RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం 9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :163 | గురువారం అక్టోబర్ 01,2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం..
ఫిరంగులమై పేలుదాం: సీఎం రేవంత్

సిరిసిల్ల: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల.. ఉరిసిల్లగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుఖ్‌ష్ట్ర తీవససిఎ) ధ్వజమెత్తారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. " ప్రపంచంలోనే ధనిక కుటుంబంగా ఆనాడు నిజాం నవాబుకు పేరుంటే.. ఇవాళ కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని, సిరిసిల్ల ప్రజల ఓట్లను సొమ్ముగా మార్చుకుని రూ.వేల కోట్ల ఆస్తులు సంపాదించుకుని విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించారు.

కేటీఆర్‌ను అమెరికా నుంచి దిగుమతి చేసి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. 2009 నుంచి 2026 వరకు ఆరుసార్లు ఇక్కడి ప్రజలు గెలిపించారు. అయినా.. ఎందుకు నేత కార్మికుల ఆత్మహత్యలు ఆపలేకపోయారు? గల్ఫ్‌కు వలసపోతున్న కార్మికులను ఎందుకు ఆపలేకపోయారు? మీ కుటుంబాలను ఆదుకోవడానికి అణాపైసా సాయం చేయలేదు. ఒక్క రోజైనా కేసీఆర్ కుటుంబం.. మీ గురించి ఆలోచన చేసిందా? సామాజిక సమస్యలకు నిలయంగా సిరిసిల్ల మారింది. కార్మికుల కన్నీళ్లు, సంఘాల ఆందోళనలకు నిలయంగా మారింది. సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారలేదు.. మార్చారు. సిరిసిల్ల అంటే సిరులకు నిలయం అని అర్థం. ధైర్యం, దైవం కలిసి.. వెలిసిన ప్రాంతం ఇది. సిరిసిల్ల ప్రజల వేలాది ఓట్లను పచ్చనోట్లుగా మార్చుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. మానేరు ఇసుక కొల్లగొట్టి కేటీఆర్, రవీందర్‌రావు, సంతోష్‌రావు రూ.వేల కోట్లు దోచుకున్నారు.

పేజి 2లో ▶



అరేబియా సముద్రంలో రూ.3 వేల కోట్ల
విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం



- ఐసీజీ--గుజరాత్ ఏటీఎస్ సంయుక్త ఆపరేషన్
- 526 కిలోల హెరాయిన్, మెథాంఫెటమైన్ పట్టివేత
- ఐదుగురు పాకిస్థానీయుల అరెస్టు

అరేబియా సముద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా ముఠా భారీ కుట్రను భారత తీర రక్షక దళం (ఐసీజీ) భగ్నం చేసింది. గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్)తో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో రూ.3 వేల కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది.లక్షద్వీప్‌కు పశ్చిమంగా అరేబియా సముద్రంలో సెప్టెంబర్ 25న ఈ ఆపరేషన్ చేపట్టారు. ఇందులో హెరాయిన్, మెథాంఫెటమైన్ సహా సుమారు 526 కిలోల అత్యంత నాణ్యమైన మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు.

పేజి 2లో ▶



నిమ్స్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌పై సస్పెన్షన్ వేటు

- అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసులో అరెస్టై కస్టడీలో ఉన్న నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్, అదనపు ప్రొఫెసర్ డాక్టర్ నోరి లక్ష్మీ భాస్కర్‌పై సస్పెన్షన్ వేటు పడింది.

2లో

గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం'
వీబీ జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క సమీక్ష



వీబీ జీ రామ్ జీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్ష చేపట్టారు. గ్రామాల్లో పనుల గుర్తింపు, ఉపాధి కల్పన, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి క్షేత్రస్థాయి సమస్యలపై మంత్రి ఆరా తీశారు. వీబీ --జీ రామ్ జీ అమలులో గ్రామ పంచాయతీల పాత్ర, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల ఎంపికలో గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

పేజి 2లో ▶

ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం కల్పించడం ఈసీ బాధ్యత:
డిప్యూటీ సీఎం భట్టి



ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలని, ఎన్నికల సంఘం పక్షపాత వైఖరిపై ప్రజల్లో అనుమానాలున్నాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఎస్ఐఆర్‌పై ప్రజల్లో ఉన్న అనుమానాలను ఈసీ నివృత్తి చేయాలన్నారు. ఓట్ల తొలగింపుపై ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం చెప్పాలన్నారు. వేలాది ఓట్ల తొలగింపు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందన్నారు.

పేజి 2లో ▶

భారత నౌకాదళ వ్యూహాత్మక పాత్ర మరింత కీలకం

- నౌకాదళ కమాండర్ల సదస్సులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఆధునిక యుద్ధంలో సాంకేతిక పరివర్తన, సమాచార భాగస్వామ్యం అవసరం: సీడీఎస్



2లో

చికిత తానిపర్తి అభినందనలు తెల్పిన సీఎం రేవంత్ రెడ్డి

జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడలు 2026లో మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీలో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించడమే కాకుండా 2028లో లాస్ ఏంజెల్స్‌లో జరగబోయే ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి అర్హత సాధించిన తెలంగాణ ముద్దుబిడ్డ చికిత తానిపర్తితో పాటు సాహిల్ జాదవ్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు.

ఆసియా క్రీడల్లో ఒకేరోజు రెండు స్వర్ణ పతకాలు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చేసిన ఆర్చరీ క్రీడాకారిణి చికిత రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. పెద్దపల్లికి చెందిన తానిపర్తి చికిత ప్రతిభను గుర్తించి ఆమెను వెన్నంటి ప్రోత్సహించిన తల్లిదండ్రులు, కోచ్‌లను ముఖ్యమంత్రి గారు అభినందించారు.



పేజి 2లో ▶

నాచారం ఎస్సై పల్లా ప్రభాకర్‌రెడ్డి పదవీ విరమణ
37 ఏళ్ల సుదీర్ఘ సేవలో అనేక అవార్డులు, రివార్డులు



2లో

పేదోళ్ల ఇళ్లను కూల్చడమేనా ప్రజాపాలన?: హరీశ్‌రావు



2లో

శంషాబాద్‌లో విజయవాడ వెళ్లే విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్



హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ విమానం అత్యవసరంగా ల్యాండైంది. విజయవాడ వెళ్తున్న 591 ఎయిర్‌లైన్స్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్ ఈ విషయాన్ని గుర్తించి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం ఇచ్చారు. అనంతరం తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ విమానంలో 45 మంది ప్రయాణికులు ఉన్నారు. సురక్షితంగా ల్యాండ్ కావడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం సాంకేతిక బృందం విమానాన్ని తనిఖీ చేసింది. ప్రయాణికులను ప్రత్యామ్నాయ విమానంలో విజయవాడ పంపేందుకు ఏర్పాట్లు చేశారు.

దొంగతనం నెపంతో దాడి.. వ్యక్తి మృతి



2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 01,2026

సంపాదకీయం

ఎన్నికల కమిషన్ ఎవరికోసం?

'తుపాకీ పోలీసు చేతిలో ఉన్నప్పటికీ దాన్ని ఎవరిపై పేల్చాలో నిర్ణయించే అధికారం పైవాడి చేతుల్లోనే ఉంటుంది' అని ప్రముఖ నవలాకారుడు జార్జి ఆర్వెల్ తన సుప్రసిద్ధ నవల '1984'లో అన్నారు. ఒక భయంకర ఊహాజనిత ప్రపంచం గురించి చిత్రించిన ఆ నవలలో 'థాట్ పోలీస్' అని ఆర్వెల్ నిర్వచించిన వ్యవస్థలో నిర్ణయాలు అమలు చేసేవారు స్వతంత్రంగా ఆలోచించే శక్తిని కోల్పోతారు. పైవాడు ఏది చెబితే అది చేసే రోబోల్లా మారతారు. మన అధికార వ్యవస్థ ఆ సత్యాన్ని ప్రతిబింబిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరుతో అనేక కీలక నిర్ణయాలు తమకు తెలియకుండా తీసుకున్నారని ఇద్దరు ఎన్నికల కమిషనర్లు తమ కమిషన్‌లో వివిధ విభాగాలకు పంపిన 14 నోట్స్‌ను సెప్టెంబర్ 24న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లీక్ చేసింది. ఈ సంచలన వార్తా కథనంతో ప్రతిపక్షాలకు, బీజేపీని వ్యతిరేకించే అనేక వర్గాలకు ఎక్కడి లేని ఆవేశం పుట్టుకొచ్చింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను దేశద్రోహి అని నిందిస్తూ, ఆయనను ఉరితీయాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా ప్రభవించిన కాక్రోచ్ జనతా పార్టీ కూడా దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది. విచిత్రమేమంటే రెండు రోజుల తర్వాత ఇదే ఎన్నికల కమిషన్ తమ నిర్ణయాలన్నీ కలిసికట్టుగా తీసుకున్నామని ప్రకటించింది. ముగ్గురు ఎన్నికల కమిషనర్లు సమావేశమైన ఫొటోను కూడా పత్రికలకు విడుదల చేశారు.

అయితే ప్రతిపక్షాలు, బీజేపీ వ్యతిరేక వర్గాలు ఎంత గగ్గోలు సృష్టిస్తున్నా కేంద్రంలో కీలకమైన నిర్ణయాలు తీసుకునే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా దాని గురించి అంత సీరియస్‌గా ఉన్నట్లు కనపడడం లేదు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వార్త వచ్చిన సమయానికి మోదీ ఢిల్లీలోని సేవాతీర్థ్‌లో చింతన్ శిబిర్ పేరుతో కేంద్ర కేబినెట్ మంత్రులతో రెండు రోజుల ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. తాము చేపట్టబోయే పాలనా సంస్కరణలు, వికసిత్ భారత్--2047కు రోడ్ మ్యాప్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ఎక్స్‌ప్రెస్ వార్తపై సెప్టెంబర్ 25న ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళనకు ఉపక్రమించాయి. ఆ రోజు దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి అయినందున ప్రధాని మోదీ యువతీ యువకులతో కలిసి భజన్ క్లబ్బింగ్ పేరిట 'అచ్యుతం, కేశవం' 'రాధే రాధే' వంటి భజన గీతాలను ఆలపించారు. స్వయంగా కంజీరా వాయిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం యూపీ ట్రేడ్ షో, అహ్మదాబాద్‌లో ఎల్ఎన్‌జీ రైలు ప్రారంభం, ఉగ్రవాద నిరోధక సదస్సు తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారే కానీ విపక్షాల ఆందోళన పట్ల ఏ మాత్రం స్పందించలేదు.

తమ మధ్య ఎలాంటి విభేదాలూ లేవని ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ప్రకటించినంత మాత్రాన దేశంలో ఎన్నికల వ్యవస్థ సక్రమంగా నడుస్తుందని బుద్ధిజీవులు ఎవరూ అనుకునే అవకాశాలు లేవు. ఇద్దరు మాజీ ఎన్నికల కమిషనర్లు లావాసా, రావత్ కూడా 'సర్' అమలవుతున్న తీరును తీవ్రంగా విమర్శించారు. సర్ నిర్వహణకు అనుసరిస్తున్న పద్ధతి రాజ్యాంగ వ్యతిరేకమని, లోపభూయిష్ఠమని లావాసా విమర్శిస్తే... ఎన్నికల కమిషన్ పనిచేస్తున్న తీరు సక్రమంగా లేదని, దాని విశ్వసనీయతపై కారుమేఘాలు కమ్ముకున్నాయని రావత్ అభిప్రాయపడ్డారు. నిజానికి వివిధ విభాగాలకు ఇద్దరు ప్రస్తుత కమిషనర్లు పంపిన నోట్స్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రతినిధికి ఎలా చేరాయి? ఒక్కో విభాగం నుంచి నోట్స్ సేకరించడం కష్టమని, ఇద్దరు ఎన్నికల కమిషనర్లలో ఏ ఒక్కరో తమ వద్ద ఉన్న అన్ని నోట్స్‌ను లీక్ చేయడం అసాధ్యమని ఎన్నికల సంఘం అంతర్గత వర్గాలు చెబుతున్నాయి. ఏమైనప్పటికీ ఈ ముగ్గురు ఎన్నికల కమిషనర్లు చివరకు అంతా క్షేమమే అన్నట్లుగా పత్రికా ప్రకటన చేసి చేతులు దులుపుకున్నారు. నిజానికి గత మే నుంచి ఆగస్టు వరకు ముఖాముఖి చూసుకుని ఈ ముగ్గురు అధికారులు తమలో తాము సర్దుకుపోయేందుకు ఏ ప్రచ్ఛన్న హస్తం దోహదం చేసిందో ఊహించడం కష్టం కాదు.

మొన్నటి వరకూ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఓట్ల చోరీ గురించి గొంతు చించుకుంటూ ఉండేది. అయితే ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నోట్స్ బయటపడ్డాక దేశవ్యాప్తంగా మోదీ వ్యతిరేక శక్తులు వేర్వేరుగా స్పందించడం మొదలుపెట్టాయి. దేశమంతటా యూట్యూబర్లు విస్తృతంగా జ్ఞానేశ్ కుమార్‌ను దుయ్యబట్టడం మొదలుపెట్టారు. ఇంతకూ దేశంలో ఏ వివాదం ఎంతకాలం సాగుతుందో చెప్పలేము. నీట్ పేపర్ లీక్ వివాదం సద్దుమణిగింది. అయోధ్యలోని రామమందిరంలో చందా చోరీ గురించి ఎవరూ మాట్లాడడం లేదు. యూపీఐపై లెవీ చార్జీల గురించి కూడా జరగాల్సినంత చర్చ జరగలేదు. పెట్రోల్‌లో ఇథనాల్ వివాదం ఎప్పుడో తెరమరుగైంది. ఒక వివాదం తర్వాత మరో వివాదం వస్తూ పోతూనే ఉన్నది. పార్లమెంటు సమావేశాలు జరగడం, స్తంభించిపోవడం మామూలయిపోయాయి. ఇప్పుడు ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అక్రమాల గురించి ఎవరైనా ఎంతకాలం మాట్లాడతారో చెప్పడం కష్టం. న్యాయవ్యవస్థ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. అస్మదీయులనే ఎన్నికల కమిషనర్లుగా నియమించే అవకాశం గురించి ఒక న్యాయమూర్తి మాట్లాడితే 'మీరు మాత్రం మీకు నచ్చిన వారిని న్యాయమూర్తులుగా కొలీజియంలో నియమించుకోవడం లేదా?' అని సొలిసిటర్ జనరల్ ప్రశ్నించారు.

గతంలో బోఫోర్స్ కుంభకోణం గురించి ప్రతిపక్షాలు దాదాపు రెండేళ్లు తీవ్రంగా ఉద్యమించి చివరికి రాజీవ్ గాంధీ ప్రభుత్వం అధికారం కోల్పోయేలా చేశాయి. యూపీఏ పాలనలో అవినీతికి వ్యతిరేకంగా మూడేళ్లకు పైగా ఆందోళనను నిర్వహించి, మోదీ అధికారం చేపట్టే వరకూ బీజేపీ విశ్రమించలేదు. ఎన్నికల కమిషన్ అక్రమంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, జిల్లా, రాష్ట్ర అధికారులకు కేంద్ర డేటాబేస్ అందుబాటులో లేకపోవడం, 16 లక్షల మంది ఓటర్లను తొలగించడం సరైనదంటూ సీఈసీ ఏకపక్షంగా అప్పీళ్లు దాఖలు చేయడం, గోవాలో తొలగించిన ఓటర్లను స్థానిక అధికారులే జాబితాలో చేర్చలేకపోవడం తీవ్రమైన విషయాలే, సందేహం లేదు. అయినా వీటన్నిటిపై ప్రజల్లో ఒక ఉద్వేగపూరితమైన వ్యతిరేకతను నిర్మించకపోతే ప్రతిపక్షాలు చేయగలిగేది ఏమీ లేదు. పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించడం వల్లే బెంగాల్, బిహార్, హరియాణా ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని, ఆ ఎన్నికలను రద్దు చేయాలని వాదిస్తున్న ప్రతిపక్షాలు సదరు రాష్ట్రాల్లో ప్రజాందోళనలను ఎందుకు నిర్వహించలేకపోతున్నాయి? బోఫోర్స్ కుంభకోణం మాదిరి ప్రజల్లో చైతన్యం తేగలిగిన పరిస్థితి ఎన్నికల అక్రమాల విషయంలో రాగలదా?

ఎడిటర్ చైతన్య

సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం..
ఫిరంగులమై పేలుదాం: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

నేత కార్మికులు, గీత కార్మికులను ఆదుకుంటామన్నారు.. ఏవీ చేయలేదు. వేములవాడ శివయ్య, భద్రాద్రి రామయ్యకు శరగోపం పెట్టిన వ్యక్తి కేసీఆర్ ఒక్కరే. నేత కార్మికుల కోసం పదేళ్లలో బీఆర్ఎస్ రూ.2,234 కోట్లు ఖర్చు చేస్తే... రెండున్నర సంవత్సరాల ప్రజాపాలనలో రూ.1731 కోట్లు ఇచ్చాం. రెండున్నరేళ్లలో ఈ జిల్లాకు రూ.1700 కోట్ల నిధులు ఇచ్చాం. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్ల గడీని బద్దలు కొడదాం. సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం. ఇదే కాంగ్రెస్ కార్యకర్తల ప్రతిజ్ఞ. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పద్మశాలి బిడ్డను మండలికి పంపాలి. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన మొనగాడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి. రేవంత్, మహేశ్ గౌడ్.. జోడీ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకొస్తుంది" అని సీఎం అన్నారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భారత నౌకాదళ వ్యూహాత్మక పాత్ర మరింత కీలకం

మొదటిపేజీ తరువాయి

భారత నౌకాదళ కమాండర్ల రెండో సదస్సు--2026 న్యూఢిల్లీలోని నౌసేన భవన్‌లో ప్రారంభమైంది. సెప్టెంబర్ 29న ప్రారంభమైన ఈ మూడు రోజుల సదస్సులో నౌకాదళ సీనియర్ అధికారులు, ఆపరేషనల్, ఏరియా కమాండర్లు పాల్గొని కార్యాచరణ సంసిద్ధత, సముద్ర భద్రత, భవిష్యత్ సామర్థ్యాల అభివృద్ధిపై సమగ్రంగా చర్చిస్తున్నారు.

భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రస్తుత సముద్ర భద్రతా పరిస్థితులు, నౌకాదళ కార్యాచరణ స్థితిని సమీక్షించారు. సముద్ర రంగంలో ప్రస్తుతం ఎదురవుతున్న, భవిష్యత్‌లో తలెత్తే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు అత్యున్నత స్థాయి యుద్ధ సంసిద్ధత, చురుకుదనం, వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యాన్ని కొనసాగించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వేగంగా అందిపుచ్చుకోవడంతోపాటు నౌకాదళ సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.

సదస్సును ఉద్దేశించి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ సముద్ర రంగంలో భారత్ బాధ్యతలు వ్యూహాత్మకంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో అత్యవసర పరిస్థితులకు ముందుగా స్పందించే శక్తిగా, విశ్వసనీయ భద్రతా భాగస్వామిగా భారత నౌకాదళం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సముద్ర నిఘా వ్యవస్థలు, విశ్లేషణ సామర్థ్యం, కార్యాచరణ ప్రతిస్పందనను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులను ప్రస్తావించిన రాజ్‌నాథ్ సింగ్, భారత నౌకాదళం చేపట్టిన 'ఆపరేషన్ ఊర్జా సురక్ష' దేశ ఇంధన భద్రతను కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. రక్షణ రంగంలో ఆత్మనిర్భరత, స్వదేశీ సామర్థ్యాల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. సురక్షితమైన సముద్రాలు దేశ భద్రతకు, వికసిత భారత్ లక్ష్య సాధనకు అత్యంత కీలకమని స్పష్టం చేశారు.

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి మాట్లాడుతూ భారత నౌకాదళం దేశానికి వ్యూహాత్మక శక్తిని పెంచే కీలక దళమని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానం స్వీకరణ, ఆత్మనిర్భరత సాధన, దేశ ఇంధన భద్రత పరిరక్షణకు నౌకాదళం చేస్తున్న నిరంతర కృషిని అభినందించారు.

ఆధునిక యుద్ధ స్వరూపం వేగంగా మారుతోందని, అందుకు అనుగుణంగా సాంకేతిక పరివర్తనను వేగవంతం చేయాలని సీడీఎస్ సూచించారు. సాయుధ దళాల మధ్య నిరంతర సమాచార భాగస్వామ్యం, సమన్వయం, ప్రతికూల పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం పెరగాలని తెలిపారు. త్రివిధ దళాల మధ్య సంయుక్త కార్యాచరణ, సమగ్ర అనుసంధానం మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని వివరించారు.

భారత సైన్యాధిపతి జనరల్ ధీరజ్ సేథ్ కూడా నౌకాదళ కమాండర్లతో సమావేశమై ప్రస్తుత భద్రతా పరిస్థితులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. త్రివిధ దళాల మధ్య సమన్వయం, పరస్పర కార్యాచరణ సామర్థ్యం, నూతన భద్రతా సవాళ్లకు సమగ్ర ప్రతిస్పందనలను మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. సంయుక్త సంసిద్ధతను పెంచేందుకు దళాల మధ్య కార్యాచరణ అనుభవాలు, పాఠాలను నిరంతరం పంచుకోవాలని సమావేశం అభిప్రాయపడింది. మూడు రోజుల సదస్సులో నౌకాదళ కార్యకలాపాలు, యుద్ధ సామగ్రి, రవాణా--సరఫరా వ్యవస్థలు, మానవ వనరులు, శిక్షణ, దళాల అభివృద్ధి, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై విస్తృతంగా చర్చించనున్నారు. దళాల సంఖ్యను సమర్థంగా వినియోగించడం, యుద్ధ సంసిద్ధతను బలోపేతం చేయడం, సామర్థ్యాల అభివృద్ధిని వేగవంతం చేసే చర్యలను కూడా సమీక్షించనున్నారు.

చికిత తానిపర్తి అభినందనలు
తెల్పిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఉపాధి పనుల్లో పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనానికి పెద్దపీట అని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా మండల, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి, గ్రామాలకు అభివృద్ధి, వీబీ --జీ రామ్ జీ అమలును మరింత పటిష్ఠం చేయాలని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 12 వేల మందికిపైగా సర్పంచులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల, జిల్లా అధికారులు పాల్గొన్నారు

పేదోళ్ల ఇళ్లను కూల్చడమేనా ప్రజాపాలన?: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: 'పేదోళ్ల ఇళ్లను కూల్చి.. వారి బతుకులను రోడ్డున పడేయడమేనా ప్రజాపాలన' అని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. కొడంగల్ నియోజకవర్గం మద్దూరులో ఇళ్ల కూల్చివేతపై మంగళవారం ఆయన 'ఎక్స్'లో స్పందించారు. "కొడంగల్ బిడ్డను అంటూ కొడంగల్ ప్రజల ఇళ్లనే కూల్చేస్తారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి? మద్దూరులో రాత్రికి రాత్రే పేదల ఇళ్లపైకి బుల్డోజర్లను నడిపించే హక్కు మీకు ఎవరిచ్చారు? కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఇంత కఠినంగా ఎందుకు వ్యవహరిస్తున్నారు? యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గొప్పగా చెప్పుకొనే భూసేకరణ చట్టం-2013 ప్రకారం బాధితులకు తక్షణం పరిహారం, పునరావాసం కల్పించాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

'20 నెలలుగా 4 వేల మంది స్వీపర్లకు జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గం. ఇదేనా ఒకటో తారీకున జీతాలు ఇవ్వడం అంటే..' అని ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని ఉద్దేశించి హరీశ్‌రావు 'ఎక్స్'లో మరో పోస్ట్ పెట్టారు.

నాచారం ఎస్సై పల్లా ప్రభాకర్‌రెడ్డి పదవీ విరమణ

మొదటిపేజీ తరువాయి



నాచారం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ పల్లా ప్రభాకర్‌రెడ్డి 37 ఏళ్ల సుదీర్ఘ పోలీసు సేవ అనంతరం మంగళవారం పదవీ విరమణ చేశారు.

1989లో కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో చేరిన ప్రభాకర్‌రెడ్డి అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. 2011లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన ఆయన, 2024లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. గత రెండేళ్లుగా నాచారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా సేవలందించారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, నిజాయతీ, క్రమశిక్షణకు గుర్తింపుగా ఆయన తన సర్వీసులో 95 నగదు రివార్డులు, ఒక సేవా పతకం, ఒక ఉత్తమ సేవా పతకం, ఆరు ప్రశంసాపత్రాలు, 60 గుడ్ సర్వీస్ ఎంట్రీ రివార్డులు అందుకున్నారు. మాజీ డీజీపీలు పేర్వారం రాములు, సుకుమార్, మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పలు నగదు రివార్డులు స్వీకరించారు.

ప్రభాకర్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా నాచారం పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. పోలీసుశాఖకు ఆయన అందించిన సేవలను కొనియాడుతూ భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది పల్లా ప్రభాకర్‌రెడ్డికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల వ్యవస్థపై
ప్రజల్లో విశ్వాసం కల్పించడం ఈసీ బాధ్యత:

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు తొలగించడం ఈసీ బాధ్యత అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్‌పై ప్రజల్లో ఉన్న డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు గెలవొచ్చు.. ఓడిపోవచ్చు.. వ్యవస్థపై ప్రజల నమ్మకం ముఖ్యం అని చెప్పారు. తెలంగాణ సంక్షేమ పథకాలను 'ఫ్రీబీస్'గా చూడొద్దు అన్నారు. ?కొచ్చిలో 'ఇండియా టుడే సౌత్ కాన్క్లేవ్'లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగంగా అమలు చేస్తున్నామని, తొలిదశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించామని వివరించారు. మరో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులో ఉందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌తో 53 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మంచి విద్యతో నాణ్యమైన మానవ వనరులను తయారు చేయవచ్చని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సమాఖ్య స్ఫూర్తితో న్యాయం చేయాలని,రాష్ట్రాలు దేశానికి అందిస్తున్న సహకారాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జీఎస్‌టీ సమావేశాల్లోనూ దక్షిణాది రాష్ట్రాల అంశాన్ని ప్రస్తావించాని తెలిపారు.

?రాష్ట్రాల మధ్య పోటీ ఆరోగ్యకరమైనదే అని స్పష్టం చేశారు. ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఫైనాన్షియల్ సిటీ, హైటెక్ సిటీ తెలంగాణకు బలం అని చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డితో కలిసి పనిచేసిన అనుభవం ఎప్పటికీ గుర్తుండిపోతుందని డిప్యూటీ సీఎం అన్నారు. వైఎస్ఆర్ మార్గనిర్దేశం కాంగ్రెస్ సిద్ధాంతాలపై నా నమ్మకాన్ని బలపరిచిందన్నారు.

?కాంగ్రెస్‌ను వీడిన పాత నాయకులంతా తిరిగి పార్టీలోకి రావాలని కోరారు.

?దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను వీడిన నాయకులకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

?తిరిగి కాంగ్రెస్‌లో చేరి దేశాన్ని బలోపేతం చేయడానికి కలిసి పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డితో 100 శాతం సఖ్యతతో కలిసి పనిచేస్తున్నామని..తామంతా చర్చించుకుని, ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

?రాష్ట్రంలో కాంగ్రెస్ సిద్ధాంతాల అమలే మా లక్ష్యం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

నిమ్స్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌పై సస్పెన్షన్ వేటు

మొదటిపేజీ తరువాయి

అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసులో అరెస్టై కస్టడీలో ఉన్న నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్, అదనపు ప్రొఫెసర్ డాక్టర్ నోరి లక్ష్మీ భాస్కర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ సెప్టెంబర్ 28న ఉత్తర్వులు జారీ చేశారు.ఏసీబీ అధికారులు పంపిన రేడియో మెసేజ్‌ల ఆధారంగా డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌ను సెప్టెంబర్ 22న సాయంత్రం 6.30 గంటల నుంచి అరెస్టు చేసి కస్టడీలో ఉంచినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన కస్టడీ 48 గంటలకు మించడంతో తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991 ప్రకారం సస్పెన్షన్‌కు అర్హత ఏర్పడినట్లు నిమ్స్ అధికారులు తెలిపారు.

ప్రభుత్వ మెమో, ఏసీబీ రేడియో మెసేజ్‌లను పరిశీలించిన అనంతరం డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌ను 2026 సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చేలా సస్పెండ్ చేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సస్పెన్షన్ కాలంలో నిబంధనల ప్రకారం ఆయనకు జీవన భృతి చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

డాక్టర్ లక్ష్మీ భాస్కర్ సస్పెన్షన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, ఏసీబీ, విజిలెన్స్ కమిషన్ తదితర సంబంధిత అధికారులకు నిమ్స్ అధికారులు పంపించారు. ఉత్తర్వుల ప్రకారం, తదుపరి ఆదేశాలు వెలువడే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది.

అరేబియా సముద్రంలో రూ.3 వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం

మొదటిపేజీ తరువాయి

వాటిని తరలిస్తున్న నౌకలోని ఐదుగురు పాకిస్థాన్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు.నిఘా వర్గాల నుంచి అందిన విశ్వసనీయ సమాచారంతో ఐసీజీ బృందాలు సముద్రం, గగనతలం నుంచి అనుమానిత నౌకపై నిఘా పెట్టాయి. దాని కదలికలను నిరంతరం పర్యవేక్షించి సమన్వయంతో వెంబడించాయి. చివరకు అంతర్జాతీయ సముద్ర జలాల్లో అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న ఇరాన్‌కు చెందిన ధౌ పడవను అడ్డుకుని తనిఖీ చేశాయి.అదుపులోకి తీసుకున్న పడవ, సిబ్బంది, స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను సాయుధ భద్రత మధ్య ముంబైకి తరలించారు. నిందితులను వివిధ దర్యాప్తు సంస్థలు సంయుక్తంగా విచారిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తుతోపాటు చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 'నషా ముక్త్ భారత్' సాధనలో ఈ ఆపరేషన్ కీలక విజయమని పేర్కొన్నారు. భారత సముద్ర జలాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాతోపాటు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడంలో ఏమాత్రం సహించబోమనే ఐసీజీ నిబద్ధతను ఈ చర్య చాటిచెప్పిందని అధికారులు వెల్లడించారు.

దొంగతనం నెపంతో దాడి..
వ్యక్తి మృతి

మొదటిపేజీ తరువాయి

వెల్దుర్తి: వెల్దుర్తి మండలం మన్నెవారి జలాల్‌పూర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగతనం చేశాడనే నెపంతో ఓ వ్యక్తిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేసిన ఘటనలో బాధితుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం ఉదయం గ్రామంలో గణేశ్ నిమజ్జనోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గుండేని ప్రవీణ్ అనే వ్యక్తికి చెందిన చరవాణి చోరీకి గురయింది. దీన్నీ బ్యాగరి రామానుజం(40) దొంగలించాడని బాధితుడు ఆరోపించాడు. అర్ధరాత్రి గ్రామంలో గ్రామంలో కనిపించగా.. అతడిపై ప్రవీణ్ కుటుంబ సభ్యులు, ఇతరులు కలిసి దాడి చేశారు. ఈ ఘటనలో రామానుజంకు తీవ్ర గాయాలయ్యాయి.



స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా ప్రవీణ్ కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దీంతో రామానుజం మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ మార్చురీకి తరలించారు. ఘటనకు సంబంధించి 8 మంది నిందితులు వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. గ్రామంలో ఉద్రిక్తత ఏర్పడకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 01,2026

శిక్షణతోనే సమర్థ పోలీస్ నాయకత్వం

- ప్రొబేషనరీ డీఎస్పీలకు డీజీపీ సీ.వి. ఆనంద్ దిశానిర్దేశం
- 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలతో గంటన్నరపాటు ముఖాముఖి
- నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేకంగా సూచనలు
- పోలీస్ విధుల్లో శారీరక, మానసిక దృఢత్వం కీలకం
- రోజుకు కనీసం గంట క్రీడలు లేదా వ్యాయామానికి కేటాయించాలి
- 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విజేతలకు పతకాలు అందజేత



హైదరాబాద్, సెప్టెంబరు 30: జన తెలంగాణ

పోలీస్ అధికారుల కెరీర్‌కు శిక్షణే పునాది అని తెలంగాణ డీజీపీ సీ.వి. ఆనంద్ అన్నారు. సమర్థవంతమైన పోలీస్ అధికారులుగా ఎదగాలంటే క్రమశిక్షణ, నిబద్ధత, నాయకత్వ లక్షణాలతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలతో డీజీపీ బుధవారం ముఖాముఖి నిర్వహించారు. సుమారు గంటన్నరపాటు సాగిన ఈ కార్యక్రమంలో పోలీస్ నాయకత్వం, బాధ్యతలు, నైతికత, ప్రజలతో వ్యవహరించే తీరు తదితర అంశాలపై ఆయన విస్తృతంగా మాట్లాడారు.

బాస్ వేరు.. నాయకుడు వేరు

పదవిలో ఉన్నంత మాత్రాన నాయకత్వం రాదని, నాయకుడికి ప్రత్యేకమైన లక్షణాలు అవసరమని డీజీపీ పేర్కొన్నారు. ధైర్యం, స్పష్టమైన దార్శనికత, సమగ్రత, విలువలు--నైతికత, బృంద స్ఫూర్తి, నిష్పక్షపాత వైఖరి, సమర్థమైన కమ్యూనికేషన్, కష్టపడి పనిచేసే తత్వం, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతతో పాటు వినయం ముఖ్యమైన నాయకత్వ లక్షణాలని వివరించారు.

ముఖ్యంగా నైతిక విలువలపై యువ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విధి నిర్వహణలో చేసే చిన్న పొరపాట్లు కూడా భవిష్యత్తులో వారి ప్రతిష్ఠపై ప్రభావం చూపుతాయని చెప్పారు. పోలీస్ సర్వీసులో మూడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ కెరీర్ ఉండే నేపథ్యంలో తమ ప్రతిష్ఠను కాపాడుకోవడం ప్రతి అధికారికి అత్యంత కీలకమని అన్నారు.

చట్ట పరిజ్ఞానంతో పాటు మానవీయ దృక్పథం

శిక్షణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లపై ప్రొబేషనర్లు అవగాహన పెంచుకోవాలని డీజీపీ సూచించారు. ప్రజలతో వ్యవహరించడం, నేరాల దర్యాప్తు, చట్టాల అమలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌లో వినియోగించడం వంటి అంశాల్లో సమగ్ర నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు.

చట్టాలపై పరిజ్ఞానం మాత్రమే మంచి పోలీస్ అధికారిగా తీర్చిదిద్దదని, నాయకత్వం, మానవీయ దృక్పథం, దర్యాప్తు నైపుణ్యం, సాంకేతిక అవగాహన, శారీరక దృఢత్వం, ప్రజలతో సమర్థమైన కమ్యూనికేషన్ కూడా అవసరమని పేర్కొన్నారు.

"ప్రజలకు భద్రత కల్పించడం, వారికి సకాలంలో న్యాయం అందేలా చూడటమే పోలీసింగ్ అంతిమ లక్ష్యం" అని డీజీపీ అన్నారు.

10 నెలల ప్రొఫెషనల్ కోర్సు

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. ప్రొబేషనరీ డీఎస్పీల ప్రొఫెషనల్ కోర్సులో 74 మంది పురుషులు, 38 మంది మహిళలు కలిపి మొత్తం 112 మంది శిక్షణ పొందుతున్నారని తెలిపారు. సుమారు 10 నెలలపాటు జరిగే కోర్సులో ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణకు సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు.

భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), క్రిమినల్ లా, క్రిమినాలజీతో పాటు నేర దర్యాప్తు, మోడల్ పోలీసింగ్, ఆస్తి సంబంధిత నేరాలు, ఆర్థిక నేరాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సీనియర్ పోలీస్ అధికారులు, వివిధ రంగాల నిపుణులతో తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

క్షేత్రస్థాయిలో ఎదురయ్యే పరిస్థితులపై ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా కాంబాట్ వ్యాయామాలు, గుర్రపు స్వారీ, ఈత, వివిధ రకాల ఆయుధాల వినియోగంపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

క్రీడలతో దేహదారుఢ్యం.. మానసిక ఉల్లాసం

అనంతరం 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 క్లస్టర్--సీలో విజేతలకు డీజీపీ పతకాలు, బహుమతులు అందజేశారు. సెప్టెంబరు 28న ప్రారంభమైన మూడు రోజుల పోటీలు బుధవారం ముగిశాయి.

బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో కానిస్టేబుల్ స్థాయి నుంచి ఐపీఎస్ అధికారుల వరకు 700 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు ఒత్తిడితో కూడిన విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమని డీజీపీ అన్నారు. ప్రతి పోలీస్ అధికారి రోజుకు కనీసం గంటపాటు క్రీడలు లేదా శారీరక వ్యాయామానికి కేటాయించాలని సూచించారు.

క్లస్టర్లతో మరింత మందికి అవకాశం

పోలీస్ క్రీడలను గతంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించేవారని, ప్రస్తుతం క్లస్టర్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎక్కువ మంది పోలీస్ క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తున్నామని డీజీపీ తెలిపారు.

క్లస్టర్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి, వారికి మరింత పోటీ అనుభవం కల్పించడం ద్వారా ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. పోలీస్ శాఖలో క్రీడలకు మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐజీపీ (పిఎఎల్) గజరావు భూపాల్, డిప్యూటీ డైరెక్టర్లు చేతన, మురళీధర్, ఇతర సీనియర్ అధికారులు, అకాడమీ సిబ్బంది, ట్రైనీ ప్రొబేషనరీ డీఎస్పీలు పాల్గొన్నారు.

ూు, ఎు విద్యుత్ కనెక్షన్లకు యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీలు -- పారదర్శకత, సరళత, వేగవంతమైన సేవలు

వినియోగదారులకు ముందుగానే ఖర్చుపై స్పష్టత -- పరిశ్రమలకు వేగవంతమైన విద్యుత్ కనెక్షన్లు



హైదరాబాద్ సెప్టెంబర్ 30 జన తెలంగాణ

తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ు+జు=జ) ఇటీవల జారీ చేసిన నూతన నిబంధనల ప్రకారం ఎల్‌టీ (ూు) మరియు హెచ్‌టీ (ఎు) విద్యుత్ కనెక్షన్లకు యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీల (ఖూూజ) విధానంపై అవగాహన కల్పించేందుకు టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ గారు పాల్గొని నూతన విధానం వల్ల వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (కమర్షియల్) శ్రీ చక్రపాణి గారు పాల్గొన్నారు.

సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్ గారు మాట్లాడుతూ, విద్యుత్ కనెక్షన్ల మంజూరులో పారదర్శకత, సరళత మరియు సమయపాలనకు ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ు+జు=జ) తీసుకొచ్చిన యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీల విధానం విద్యుత్ రంగంలో ఒక ముఖ్యమైన సంస్కరణగా నిలుస్తుందని అన్నారు.

గతంలో హెచ్‌టీ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో సర్వీస్ ఎక్కడి నుంచి ఇవ్వాలి, ఎంత దూరం నుంచి లైన్ తీసుకురావాలి, ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం ఎంత ఉండాలి వంటి అంశాల ఆధారంగా అంచనా వ్యయాలు మారుతూ ఉండేవని తెలిపారు. కొత్త విధానంలో లోడ్ ఆధారంగా ముందుగానే నిర్ణయించిన స్థిర ఛార్జీలు ఉండటంతో వినియోగదారులకు ఖర్చుపై స్పష్టత లభిస్తుందని చెప్పారు. వినియోగదారులకు ముందుగానే ఖర్చుపై స్పష్టత కల్పించడం, కేసు వారీ అంచనాల వల్ల ఏర్పడే అనిశ్చితిని తొలగించడం, దరఖాస్తుల పరిశీలన మరియు సేవల మంజూరు ప్రక్రియను మరింత వేగవంతం చేయడం వంటి అనేక ప్రయోజనాలను ఈ విధానం అందిస్తుందని పేర్కొన్నారు.

అదేవిధంగా ఓవర్‌హెడ్ (ూఎ), అండర్‌గ్రౌండ్ (ఖ+) నెట్‌వర్క్‌లకు వేర్వేరు ప్రమాణిత రేట్లు నిర్ణయించడం ద్వారా వ్యవస్థ మరింత పారదర్శకంగా మారిందన్నారు. గతంలో అంచనా వ్యయాల్లో 30 నుంచి 40 శాతం వరకు వ్యత్యాసం వచ్చే అవకాశం ఉండేదని, ఇప్పుడు అలాంటి అనిశ్చితికి పూర్తిగా తెరపడుతుందని పేర్కొన్నారు.

11 కేవీ హెచ్‌టీ కనెక్షన్లకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ు+జు=జ) నిర్ణయించిన యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీ ?4,078 ప్రతి కేవీఏ (ఎఎూ). ఈ ఛార్జీకి అదనంగా అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం డెవలప్‌మెంట్ ఛార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్, ఖర్చులు వర్తిస్తాయి.

ఈ యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీల విధానం ప్రస్తుతం ఉన్న 11 కేవీ విద్యుదీకరించిన నెట్‌వర్క్‌లోని కామన్ ఫీడర్ ద్వారా సరఫరా పొందే మరియు విద్యుదీకరించిన నెట్‌వర్క్ నుండి 1 కిలోమీటర్ మార్గ పొడవు (=శీబ్‌వ ూవఅస్త్రష్ట్ర) లోపల ఉన్న అర్హత కలిగిన హెచ్‌టీ కనెక్షన్లకు మాత్రమే వర్తిస్తుంది.

1 కిలోమీటర్‌కు మించి లైన్ పొడిగింపు అవసరమయ్యే హెచ్‌టీ కనెక్షన్లకు యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీలు వర్తించవు. అటువంటి సందర్భాల్లో ప్రస్తుత అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం సాధారణ విధానంలో (జుర్‌అఎఫ్‌వ ఝీంఅం) సర్వీస్ లైన్ అంచనాలు రూపొందించి కనెక్షన్లు మంజూరు చేయబడతాయి.

ఉదాహరణకు 200 కేవీఏ లోడ్ కలిగిన హెచ్‌టీ కనెక్షన్‌కు నిర్ణయించిన యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీ చెల్లించిన తరువాత అవసరమైన నెట్‌వర్క్ విస్తరణ ఫీడర్ ఏర్పాట్లు వంటి సాంకేతిక బాధ్యతలను టీజీఎస్పీడీసీఎల్ నిర్వహిస్తుందని తెలిపారు. వినియోగదారులు ఈ అంశాలపై ప్రత్యేకంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

జీఐఎస్ (+×ూ) ఆధారిత నెట్‌వర్క్ మ్యాపింగ్ ద్వారా విద్యుత్ మౌలిక సదుపాయాల వివరాలు డిజిటల్ రూపంలో అందుబాటులోకి వస్తున్నాయని, అయినప్పటికీ లోడ్ ఫీజిబిలిటీ, నెట్‌వర్క్ సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని తుది సాంకేతిక నిర్ణయాలను సంస్థే తీసుకుంటుందని వివరించారు.

ఆన్‌లైన్ సేవల ద్వారా దరఖాస్తు ఏ దశలో ఉందో, ఎంత ఛార్జీ చెల్లించాలో, ఫైలు ప్రస్తుతం ఎవరి వద్ద ఉందో తెలుసుకునే సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. దీంతో విద్యుత్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియ మరింత వేగవంతం, పారదర్శకంగా మారుతుందని చెప్పారు.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వాతావరణ పరిస్థితుల ప్రభావం, వ్యవసాయ మరియు పారిశ్రామిక అవసరాల మధ్య కూడా టీజీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం కృషి చేస్తున్నారని సీఎండీ పేర్కొన్నారు. పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, పెట్టుబడిదారులకు ఈ విధానం మరింత అనుకూల వాతావరణాన్ని కల్పిస్తుందని ఆయన తెలిపారు.

అలాగే టీజీఈఆర్సీ రెగ్యులేషన్ నెం.01 ఆఫ్ 2026 ప్రకారం ఎల్‌టీ వినియోగదారులకు కూడా లోడ్ ఆధారిత యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీలు అమలులో ఉన్నాయని తెలిపారు. గృహ, వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు తదితర అన్ని కేటగిరీలకు సరళమైన, పారదర్శకమైన విధానం అమలులో ఉండటంతో విద్యుత్ కనెక్షన్ల మంజూరు వేగవంతమవుతుందని చెప్పారు.

ు+జు=జ తీసుకొచ్చిన ఈ ఏకరీతి సర్వీస్ లైన్ ఛార్జీల విధానం వినియోగదారులకు వ్యయ స్పష్టతను పెంచడం, సేవల అందింపులో అనవసర జాప్యాలను తగ్గించడం, దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను సరళీకరించడం వంటి ప్రయోజనాలను కల్పించనుందని పేర్కొంది.

విద్యుత్ రంగంలో పారదర్శకత, సామర్థ్యం, జవాబుదారీతనం మరియు వినియోగదారుల సౌలభ్యాన్ని మరింత పెంచే సంస్కరణలను ప్రభుత్వం కొనసాగిస్తుందని విద్యుత్ శాఖ స్పష్టం చేసింది.

ఈ మార్పు కేవలం ఛార్జీలను నిర్ణయించే ప్రక్రియలో మార్పు మాత్రమే కాకుండా, వినియోగదారులకు మరింత స్పష్టమైన, సమర్థవంతమైన మరియు వేగవంతమైన విద్యుత్ సేవలను అందించాలనే దిశగా తీసుకున్న ముందడుగుగా చూడవచ్చు.

పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, గృహ మరియు ఇతర వినియోగదారులకు సమానమైన, పారదర్శకమైన విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినందుకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యుత్ సేవల నాణ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని చెప్పారు.

ఈ నూతన విధానాల ద్వారా వినియోగదారులకు ముందుగానే ఖర్చుపై స్పష్టత లభించడంతో పాటు విద్యుత్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ తెలిపారు.

వినియోగదారుల సౌలభ్యం, సేవల సరళీకరణ మరియు ఆధునికీకరణ లక్ష్యంగా విద్యుత్ రంగంలో చేపడుతున్న సంస్కరణలకు టీజీఎస్పీడీసీఎల్ సంపూర్ణ సహకారం అందిస్తుందని, నూతన నిబంధనలను సమర్థవంతంగా అమలు చేసి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్ గారు తెలిపారు.

విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు చాలా తక్కువగా ఉన్నాయని, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సేవల విడుదలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ప్రతి సంవత్సరం సగటున 6--7 శాతం మేర పెరుగుతోందని, రాబోయే వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించామని తెలిపారు. సబ్‌స్టేషన్లు, ఫీడర్ల సామర్థ్య పెంపు, ఫీడర్ విభజన, కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ఎటువంటి ఆలస్యం లేదని, అవసరమైన పత్రాలు లేదా ఛార్జీలు పూర్తి కాని కొన్ని దరఖాస్తులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. కేబుల్స్, ప్యానెల్స్, మీటర్లు తదితర సామగ్రి సరఫరాను కూడా మరింత సమర్థవంతంగా రూపొందించినట్లు తెలిపారు.

రాష్ట్ర భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు ఆధారిత ఉత్పత్తితో పాటు సౌర, పవన, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (దీజుూూ), రిన్యూవబుల్ ఎనర్జీ ఆధారిత ప్రత్యామ్నాయ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

హైదరాబాద్ నగర విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత విశ్వసనీయంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు అండర్‌గ్రౌండ్ (ఖ+) కేబ్లింగ్ ప్రాజెక్టును పారదర్శక టెండర్ విధానంలో అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు కింద 33 కేవీ మరియు 11 కేవీ నెట్‌వర్క్‌లను ఆధునీకరించి, ూజూూణూ ఆధారిత పర్యవేక్షణతో విద్యుత్ అంతరాయాలను తగ్గించే చర్యలు చేపడుతున్నామని వివరించారు.

నగర విద్యుత్ పంపిణీ వ్యవస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేయడంతో పాటు వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే టీజీఎస్పీడీసీఎల్ లక్ష్యమని సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ గరిష్ట డిమాండ్ నమోదు

12,299 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌తో కొత్త రికార్డు

తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్) పరిధిలో నేడు సాయంత్రం 4:16 గంటలకు 12,299 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదై సంస్థ చరిత్రలోనే కొత్త రికార్డు సృష్టించినట్లు టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు.

నేడు తెలంగాణ రాష్ట్ర మొత్తం విద్యుత్ డిమాండ్ 19,400 మెగావాట్లు నమోదు కాగా, అందులో టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో 12,299 మెగావాట్లు, టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో 6,736 మెగావాట్లు గరిష్ట డిమాండ్ నమోదైంది. ఈ రికార్డు స్థాయి డిమాండ్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ విద్యుత్ రంగం మరో కీలక మైలురాయిని అధిగమించినట్లు సీఎండీ తెలిపారు

మత్తును కలిగించే సిరప్ ల పట్టివేత..

హైదరాబాద్ సెప్టెంబర్ 30 జన తెలంగాణ



అమ్మడమే నేరం. ఆపై ఎక్కువ ధరకు అమ్మకాలు. డ్రగ్స్ ఎడిక్ట్ వ్యక్తులకు మత్తు కోసం మత్తును కలిగించే సిరప్ లను డాక్టర్ పిక్సెప్షన్ లేకుండా వినియోగదారులకు రూ.200 బదులు రూ.500 తీసుకుంటూ అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్న మెడికల్ యజమాని మెడికల్ హాల్ యజమానిపై ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం ఎ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మంజు సిబ్బంది కలిసి దాడి చేసి 50 మత్తు కలిగించే 50 బాటిల్లను పట్టుకున్నారు. తార్నాక నాగార్జున కాలనీలో ఏబీ జెనరిక్ అనే మందుల దుకాణంలో ఈ మత్తు మందు కలిగించే సిరప్ లను అమ్మకాలు జరుపుతున్నారు. ఈ కేసులో కాజా బషీర్ ఉద్దీన్ ఖాన్ అనే వ్యక్తి మత్తు కలిగించే సిరుకులను డాక్టర్ ప్రేక్షిప్సన్ లేకుండా అమ్మకాలు జరుపుతున్నట్లు అతనిపై కేసు నమోదు చేశారు. మరో అడుగు ముందుకు వేసిన నిందితుడు అవసరం ఉన్న డ్రగ్ ఎడిక్ట్ వ్యక్తులకు రాపిడో లాంటి సౌకర్యాలను కూడా కల్పిస్తూ రూ 200 సిరప్ కు మరింతగా డిమాండ్ ఎక్కువ తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుడిని నుంచి 50 మత్తుమందు కలిగించే సిరప్ లను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ తెలిపారు.

1.15 కేజీల గంజాయి పట్టివేత కేజీల..

హైదరాబాద్ సెప్టెంబర్ 30 జన తెలంగాణ



దూల్పేట్ జుమ్మీరాజ్ బజారులో మనోజ్ సింగ్ అనే వ్యక్తి గంజాయి అమ్మకాలు జరుపుతుండగా దూల్పేట్ ఎక్సైజ్ సిఐలు ప్రవీణ్ కుమార్ విప్లవ రెడ్డితో పాటు ఎస్ఐలు వెంకన్న వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి పట్టుకున్నారు. నిందితుడిని, గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

2026 అక్టోబర్ 2న గొర్రెలు, మేకలు మరియు పశువుల వధశాలలు, అలాగే మాంసం మరియు గోమాంసం విక్రయశాలలను మూసివేయాలని +ఎవీజ ఆదేశాలు జారీ చేసింది.

హైదరాబాద్, 30 సెప్టెంబర్ జన తెలంగాణ

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) పరిధిలోని గొర్రెలు, మేకలు మరియు పశువుల వధశాలలు, అలాగే మాంసం మరియు గోమాంసం విక్రయశాలలన్నింటినీ 2026 అక్టోబర్ 2న మూసివేయాలని +ఎవీజ ఆదేశాలు జారీ చేసింది.

జారీ చేసిన నోటీసు ప్రకారం, మహాత్మా గాంధీ జయంతి ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, స్టాండింగ్ కమిటీ తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

+ఎవీజ పరిధిలో వధశాలలు మరియు మాంసం, గోమాంసం విక్రయశాలల మూసివేతను అమలు చేయడంలో మున్సిపల్ అధికారులకు సహకరించాలని +ఎవీజ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను కోరారు.

బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ అవగాహన సదస్సు

చేనేత కార్మికుల సమస్యల కోసం బిజెపి నేతల పర్యటన

కరీంనగర్ సెప్టెంబర్ 30 జన తెలంగాణ



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలో శంకర్ నందన గార్డెన్ లో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా, స్థానిక శతరంజి చేనేత (నేతన్నల) కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలో పర్యటించి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు . ఆయా కార్యక్రమాలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు హాజరై , దిశా నిర్దేశం చేశారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అవగాహన

కేంద్ర ప్రభుత్వం సంప్రదాయ కుల వృత్తులవారి అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన 'పీఎం విశ్వకర్మ' పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం, ఆధునిక శిక్షణ , రాయితీ రుణాల వివరాలను లబ్ధిదారులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

చేనేత కార్మికుల సమస్యల పరిశీలన

జమ్మికుంటలో ప్రసిద్ధి చెందిన శతరంజి చేనేత కార్మికుల (నేతన్నల) పని ప్రదేశాలను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేతన్నలు ఎదుర్కొంటున్న ముడి సరుకు కొరత, గిట్టుబాటు ధరల సమస్య మరియు జీవన ప్రమాణాల మెరుగుదలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీంనగర్ జోనల్ ఇంచార్జ్ కందికట్ల సత్యనారాయణ , రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ జిల్లా కొత్త చైర్మన్ కనుమల్ల విజయ- గణపతి, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన- శంకర్, గుర్రం కావ్య -పరశురాములు, సర్పంచ్ కే విడ కుమార్ స్వామి, ఓబీసీ మోర్చా నాయకులు రాచకొండ కొమురయ్య, టంగుటూరి రాజ్ కుమార్, కడర్ల రతన్ కుమార్, గర్దాస్ సతీష్, సంపెల్లి సంపత్ రావు, ఇంగిలి ప్రభాకర్, నరాల రాజశేఖర్, కైలాసకోటి గణేష్, ఆడవాల శ్రీధర్, పొన్నగంటి రవికుమార్, దయ్యాల ప్రభాకర్, సిరియాల విజయ్, ఆకుల పోచయ్య, కడెం సతీష్, గుర్రం సంతోష్, నాగపురి విక్రం, కడిపికొండ వీరారెడ్డి, పొనగంటి సతీష్ మరియు ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ...

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ సూచన మేరకు, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కరీంనగర్ లోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలోపండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం , రాష్ట్ర కార్యదర్శి ఓబిసి మోర్చా రాజు అడిచెర్ల పాల్గొని వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, పుప్పల రఘు, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ కొమురయ్య, గర్దాస్ సతీష్, కడర్ల రతన్ కుమార్, రమేష్, రవి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 01,2026

అక్టోబర్ 7, 2026న...డా. బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 27 వ స్నాతకోత్సవం

ప్రముఖ చిత్ర నిర్మాత, రచయిత, నటుడు శ్రీ బి. నరసింగరావు గారికి గౌరవ డాక్టరేట్
తెలంగాణ గౌరవ గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లా గారు ముఖ్య అతిథి
న్యాక్ మాజీ డైరెక్టర్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొ. వి.ఎస్. ప్రసాద్ స్నాతకోత్సవ అతిథి
మీడియా ప్రతినిధుల సమావేశంలో వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 30, జన తెలంగాణ

డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 27వ స్నాతకోత్సవం బుధవారం, అక్టోబర్ 7, 2026న ఉదయం 10:30 గంటలకు భవనం వెంకట్రామ్ ఆడిటోరియం, యూనివర్సిటీ క్యాంపస్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్‌లో జరగనుందని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ - ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి బుధవారం టూరిజం ప్లాజా లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు. ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ గౌరవ గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లా గారు ముఖ్య అతిథిగా హాజరై ఎం.ఫిల్, పీహెచ్.డీ పట్టాలు, యుజి/పిజి డిగ్రీలు, బంగారు పతకాలు మరియు బుక్ ప్రైజ్‌లను ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. న్యాక్ మాజీ డైరెక్టర్, డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ వి.ఎస్. ప్రసాద్ స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవంలో ప్రముఖ చిత్ర నిర్మాత, రచయిత, నటులు శ్రీ బి. నరసింగరావు గారికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్లు ప్రకటించారు. వైస్ - ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి గారి అధ్యక్షతన జరిగే ఈ స్నాతకోత్సవంలో మొత్తం 36,145 మంది విద్యార్థులకు డిగ్రీ/పీజీ/డిప్లొమా/సర్టిఫికెట్లు కోర్సుల్లో పట్టాలు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.

పత్రికా సమావేశ ముఖ్యాంశాలు:

-మొత్తం 36,145 మంది అభ్యర్థులు డిగ్రీలు/డిప్లొమాలు/సర్టిఫికెట్లు అందుకోనున్నారు.
అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్‌లో 17,960 మంది.
పి.జి/డిప్లొమా/సర్టిఫికెట్ ప్రోగ్రామ్స్‌లో 18,185 మంది.
19,800 మంది మహిళా విద్యార్థులు డిగ్రీలు అందుకుంటున్నారు.
16,334 మంది పురుష విద్యార్థులు డిగ్రీలు అందుకుంటున్నారు.
43 మంది (యుజి-4, పిజి-39) ఆర్మీ సిబ్బంది పట్టభద్రులవుతున్నారు (పురుషులు-37, మహిళలు-6).
11 మంది ట్రాన్స్‌జెండర్లు తమ డిగ్రీలను అందుకుంటున్నారు.
ఎం.ఫిల్, పిహెచ్.డి డిగ్రీలు: 23 మంది పరిశోధక విద్యార్థులకు పిహెచ్.డి, ఒకరికి ఎం.ఫిల్ డిగ్రీ ప్రదానం చేయనున్నారు.
38 బంగారు పతకాలు (యుజిలో 16, పిజిలో 22).
మొత్తం 38 పతకాల్లో మహిళలు 29, పురుషులు 09.
యుజిలో మహిళలు 14, పురుషులు 02 బంగారు పతకాలు సాధించారు.
పిజిలో మహిళలు 15, పురుషులు 07 బంగారు పతకాలు సాధించారు.
రాజమండ్రి సెంట్రల్ జైలుకు చెందిన ఒక ఖైదీ ఒకే ప్రయత్నంలో అన్ని సబ్జెక్టులలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణుడై బంగారు పతకం మరియు బుక్ ప్రైజ్ సాధించడం విశేషం.
గత 45 ఏళ్లలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా సుమారు 6,27,175 డిగ్రీలు ప్రదానం చేసినాము.
27 మంది ఖైదీలకు డిగ్రీలు: ఈ ఏడాది స్నాతకోత్సవ ప్రత్యేకత ఏమిటంటే 26 మంది పురుష ఖైదీలు, ఒక మహిళా ఖైదీతో సహా మొత్తం 27 మంది (చెర్లపల్లి సెంట్రల్ జైలు, రాజమండ్రి సెంట్రల్ జైలు, కడప సెంట్రల్ జైలు నుండి) డిగ్రీలు అందుకుంటున్నారు. అందులో యుజి 12, పిజి 15 మంది ఉన్నారు.
ఒకటి కంటే ఎక్కువ బంగారు పతకాలు పొందినవారు - యుజి ప్రోగ్రామ్స్:
బొజ్జనపల్లి శ్రీ ఆశ్రిత (అడ్మిషన్ నెం. 1932250921) మూడు బంగారు పతకాలు సాధించారు.
కడియాల సాయిభాను (అడ్మిషన్ నెం. 0562210452) రెండు బంగారు పతకాలు సాధించారు.
హజీరా బేగం (అడ్మిషన్ నెం. 1942233723) రెండు బంగారు పతకాలు సాధించారు.
శివ పార్వతి చిప్పల (అడ్మిషన్ నెం. 1262248043) రెండు బంగారు పతకాలు సాధించారు.
నుకపెయ్యి సురేష్ (అడ్మిషన్ నెం. 0742243912) - ఖైదీ - యుజిలో ఒక బంగారు పతకం మరియు బుక్ ప్రైజ్ కూడా సాధించారు.
ఒకటి కంటే ఎక్కువ బంగారు పతకాలు పొందినవారు - పి.జి. ప్రోగ్రామ్స్:
- మంతెన శ్రీదేవి (అడ్మిషన్ నెం. 02124071205) రెండు బంగారు పతకాలు సాధించారు.
- తోట శ్వేత (అడ్మిషన్ నెం. 02123283608) రెండు బంగారు పతకాలు సాధించారు.
ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్త కోర్సులు:
యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఖ+జ) ఆమోదంతో 2026-27 విద్యా సంవత్సరం నుండి ూణూ విధానంలో 8 కొత్త ప్రోగ్రామ్స్, ఆన్‌లైన్ విధానంలో 5 కొత్త ప్రోగ్రామ్స్ ప్రవేశపెడుతున్నామని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ - ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి పేర్కొన్నారు.
ూణూ విధానంలో అందుబాటులోకి వచ్చిన కొత్త కోర్సులు (2026-27 నుండి):
- మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (వీజూ)
- ఎం.ఎస్సీ కంప్యూటర్ సైన్స్
- ఎం.ఎస్సీ డేటా సైన్స్
- ఎం.ఎస్సీ స్టాటిస్టిక్స్
- ఎం.ఎస్సీ జాగ్రఫీ
- మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (మీఔ)
- ఎం.ఏ ఎడ్యుకేషన్
- ఎం.ఏ ఎడ్యుకేషన్ (స్కూల్ అడ్మినిస్ట్రేషన్)
కొత్తగా అనుమతి పొందిన ఆన్‌లైన్ ప్రోగ్రామ్స్ (2026-27 నుండి):
డిజిటల్ విద్య వైపు అడుగులు వేస్తూ ఆన్‌లైన్ విధానంలో ఈ క్రింది ప్రోగ్రామ్స్ ప్రవేశపెడుతున్నామని వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు.
- ఎం.ఏ తెలుగు
- మాస్టర్ ఆఫ్ కామర్స్ (ఎం.కామ్)
- మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (వీదీూ) జనరల్
- బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ (బి.కామ్) - ఇంగ్లీష్ మీడియం
- బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ - తెలుగు మీడియం
నైపుణ్యం, ఉపాధి కల్పన వైపు కొత్త అడుగులు:
విద్యార్థులకు నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు విశ్వవిద్యాలయం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు (మీఖ) కుదుర్చుకుంది.
- ూ× ఆధారిత, డిజిటల్ విద్యలో జాతీయ స్థాయిలో ముందంజలో నిలిచిన డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి సమక్షంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (జూూ) తో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.
- జూూ సహకారంతో గ్రాడ్యుయేట్ ఎంప్లాయబిలిటీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించింది. ఇందులో భాగంగా జూూ-జజువీజూతో గ్రాడ్యుయేట్ ఎంప్లాయబిలిటీ ఒప్పందం కుదుర్చుకుని, ఇప్పటికే ఉన్న కోర్సుల్లో ఉపాధి అంశాలను చేర్చడం మరియు ప్రత్యేక నైపుణ్య కోర్సును అభివృద్ధి చేయడం జరుగుతోంది. డిసెంబర్ 16-18, 2025 తేదీల్లో మూడు రోజుల వర్క్‌షాప్ నిర్వహించాము.
- ుజూ ఊచీ సహకారంతో "జాబ్ అచీవర్ బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్" ప్రోగ్రామ్ - మొదటి సెమిస్టర్ నుండే విద్యార్థులను కార్పొరేట్ అవసరాలకు సిద్ధం చేస్తున్నాము.
- కామన్ సర్వీస్ సెంటర్ల (జూజ) తో మీఖ - విద్యార్థులకు ఉన్నత విద్య, డిజిటల్ సేవలను సులభంగా అందుబాటులోకి తేవడానికి 12,000 జూజ కేంద్రాల ద్వారా డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సేవలు అందిస్తున్నాము.
- స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థతో వృత్తి నైపుణ్యాల పెంపునకు మీఖ.
- దేశ సేవలో నిరంతరం నిమగ్నమై ఉన్న సైనిక సిబ్బందితో పాటు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు కూడా యూనివర్సిటీ ఇప్పటికే ఉచిత విద్యను అందిస్తోంది.
- సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (జఛాఖీ) తో మీఖ.
- సమతా సపోర్ట్ స్కీమ్: విశ్వవిద్యాలయం సమాన అవకాశాల ప్రణాళికలో భాగంగా ఆదివాసీ యువత, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులకు ఉచిత విద్యను అందించనుంది. గోండ్, కోయ, చెంచు తదితర వెనుకబడిన గిరిజన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్యను అందిస్తోంది.
- గోండు, కోయ, చెంచు వంటి ప్రత్యేకంగా వెనుకబడిన తెగలకు ఉచిత ఉన్నత విద్య అందించడానికి ఆర్థిక సహకారం అందించేలా జ్యోతి రెడ్డి ఫౌండేషన్‌తో మీఖ.
- విదేశీ భాషలలో (ఇంగ్లీష్, జర్మన్, కొరియన్, ఫ్రెంచ్) శిక్షణ కోసం ×+చీ×ుఖూ జుఎబ్ వఎష్ట్ర సహకారంతో లాంగ్వేజ్ లెర్నర్ సెంటర్ ఏర్పాటు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ. ఏ. రేవంత్ రెడ్డి గారితో ప్రారంభించేలా ప్రణాళిక చేస్తున్నాం.
- క్యాంపస్‌లో 24/7 నిరంతర విద్యుత్ సరఫరా కోసం ుఛాణజూ తో మీఖ.
- ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు "ూ× ఫర్ టీచర్స్" కార్యక్రమాన్ని పాఠశాల విద్యా శాఖతో కలిసి దీ=ూూఖ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ద్వారా నిర్వహణ.
కొత్త మౌలిక సదుపాయాల కల్పన :
యూనివర్సిటీ తీసుకునే అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని, మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. ఏ. రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు అందిస్తున్న సహకారానికి వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల తీసుకున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఆయన వెల్లడించారు. అందులో...
- పాలన, సమానత్వంపై ప్రత్యేకమైన చర్చకు యూనివర్సిటీ వేదిక కావాలనే ఆలోచనలతో బి.ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డైలాగ్ ఆన్ గవర్నెన్స్ అండ్ ఈక్విటీ (దీ=అఱణ+జు) ను ప్రారంభించాము. సమాజాన్ని విభజించే అదృశ్య గోడలను తొలగించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం దీని లక్ష్యం. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ూజ సబ్-ప్లాన్ నుండి రూ. 100 కోట్లు కేటాయించింది. దీ=అఱణ+జు కార్యక్రమాన్ని కొనసాగించడానికి వచ్చే ఐదేళ్ల పాటు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం హామీ ఇచ్చిందని వైస్-ఛాన్సలర్ వెల్లడిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.
- రూ. 10.00 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర అభ్యాస కేంద్రం (జశీఎజూతీవష్ట్రవఅంఱజవ ూఝుతీఅవతీ జవఱ్తీవ) కొత్త భవన నిర్మాణం ప్రక్రియలో ఉంది.
- రూ. 7.00 కోట్ల వ్యయంతో కొత్త ప్రహరీ గోడ మరియు అంతర్గత రహదారుల పనులు ప్రక్రియలో ఉన్నాయి.
- రూ. 12.00 కోట్ల వ్యయంతో సెంట్రలైజ్డ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్ (ూూదీ) మరియు డిజిటల్ రిసోర్స్ సెంటర్ (ణ=జ) కొత్త భవనం పనులు ప్రక్రియలో ఉన్నాయి.
- రూ. 2.00 కోట్ల వ్యయంతో సిబ్బంది క్వార్టర్స్ కొత్త భవన నిర్మాణం జరుగుతోంది.
- ఎవీణూ ద్వారా పరిపాలనా భవనం పక్కన కాక్టస్ గార్డెన్ అభివృద్ధి, క్యాంపస్‌లో జ్ఞాన వనంలో బుద్ధ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నాము.
- విద్యార్థులు, ఉద్యోగుల కోసం ఆట స్థలం అభివృద్ధి చేస్తున్నాము.
- డిజిటల్ క్లాస్ రూమ్ ూ× ణజూూ ల్యాబ్ అభివృద్ధి.
- ?విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని జూుణ భవనంలో డిజిటల్ క్లాస్ రూమ్ =ఎ= చంద్రశేఖర రావు మీటింగ్ హాల్ ను అభివృద్ధి చేశాము.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ..
పెండింగ్‌లో ఉన్న రూ.50 కోట్ల సీఎం అష్యూరెన్స్ నిధులు వెంటనే విడుదల చేయాలని వినతి
విలీన గ్రామాల సమగ్ర అభివృద్ధికి కొత్తగా రూ.300 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి



కరీంనగర్ సెప్టెంబర్ 30 జన తెలంగాణ

నగర అభివృద్ధికి అవసరమైన నిధులు సాధించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నగర అభివృద్ధి, పెండింగ్ నిధుల విడుదల, కొత్తగా విలీనమైన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు.
పెండింగ్‌లో ఉన్న రూ.50 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలి
గతంలో కరీంనగర్ నగర అభివృద్ధికి సీఎం అష్యూరెన్స్ కింద మంజూరైన నిధుల్లో ఇంకా రూ.50 కోట్లు విడుదల కావాల్సి ఉందని మేయర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా నగరంలోని పలు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.
ఇప్పటికే మంజూరైన మిగిలిన రూ.50 కోట్లను తక్షణమే విడుదల చేసి, ఆయా అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరించాలని ముఖ్యమంత్రిని కోరారు.
విలీన గ్రామాల అభివృద్ధికి రూ.300 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలి
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి కొత్తగా విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు అవసరమని మేయర్ వివరించారు. నగర విస్తరణతో పాటు విలీన ప్రాంతాల్లో ప్రజల అవసరాలు పెరిగాయని, ఆయా ప్రాంతాలను ప్రధాన నగరంతో సమానంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
విలీన గ్రామాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కొత్తగా రూ.300 కోట్ల సీఎం అష్యూరెన్స్ నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.
నగర విస్తరణకు అనుగుణంగా అభివృద్ధి పనులు
కరీంనగర్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ పేర్కొన్నారు. నగరంలోని పాత ప్రాంతాలతో పాటు కొత్తగా విలీనమైన గ్రామాల్లోనూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, "కరీంనగర్ నగర అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. నగరానికి ఇప్పటికే మంజూరై పెండింగ్‌లో ఉన్న రూ.50 కోట్ల సీఎం అష్యూరెన్స్ నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు, కొత్తగా విలీనమైన గ్రామాల సమగ్ర అభివృద్ధికి రూ.300 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరాం. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగరానికి అవసరమైన నిధులు సాధించి, అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తాం" అని తెలిపారు.
కరీంనగర్ నగర విస్తరణకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు, నగరంతో పాటు విలీన గ్రామాలకు అవసరమైన నిధులు కేటాయించి ప్రత్యేక సహకారం అందించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు మేయర్ వెల్లడించారు.

వేసవి నీటి సరఫరాపై ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి: ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 30 జన తెలంగాణ

సింగూరు--మంజీరా
ఆధారిత ప్రాంతాలకు ప్రత్యామ్నాయ జలవనరులతో ప్రాంతాలవారీ కాంటింజెన్సీ ప్రణాళిక
పనిచేస్తున్న పవర్ బోర్‌వెల్స్‌కు 15 రోజుల్లో లైన్‌మెన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం
పనిచేయని బోర్‌వెల్స్‌లో అత్యవసర అవసరాలకు ఉపయోగపడే వాటికి ప్రాధాన్య మరమ్మతులు
నీటి వృథా నియంత్రణతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
ఎస్టీపీల వద్ద ట్రీటెడ్ వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను విస్తరించాలి
ప్రైవేట్ ఎస్టీపీల సర్వే చేపట్టి 15 రోజుల్లో ట్రీటెడ్ వాటర్ లభ్యత మ్యాపింగ్ పూర్తి చేయాలి

అంబేద్కర్ వర్షిటీ డిగ్రీ, పీ.జీ ప్రవేశ గడువు పోడుగింపు

రిజిస్ట్రేషన్, ట్యూషన్ ఫీజు చెల్లింపునకు చివరి తేదీ అక్టోబర్ 13

హైదరాబాద్, సెప్టెంబర్ 30, జన తెలంగాణ

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సులు, పీ.జీ (ఎం.ఏ/ ఎం.కాం/ ఎం.ఎస్సీ, ఎం.బీ.ఏ) కోర్సులు, దీ.ూఱంఎ, వీ.ూఱంఎ, డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను చివరి తేది అక్టోబర్ 13, 2026 వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయంలో 2024-25, 2025-26 విద్యా సంవత్సరాల్లో డిగ్రీ లో చేరిన ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు లేదా అంతకు ముందు చేరిన డిగ్రీ / పీ.జీ విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన వారు కూడా అక్టోబర్ 13వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్ లైన్ లో లేదా నెట్ బ్యాంకింగ్ / క్రెడిట్ / డెబిట్ కార్డ్ లేదా ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా చెల్లించాలని సూచించారు.
పూర్తి సమాచారం, ఆన్ లైన్ లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదా విశ్వవిద్యాలయ హెల్ప్ డెస్క్ నంబర్లు: 040-23680 222 / 333 / 444 / 555, టోల్‌ఫ్రీ నెం. 18005990101 లో లేదా www.braouonline.in, www.braou.ac.in లో పొందొచ్చన్నారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో కిసాన్ మేళాకు హాజరైన తెలంగాణ వ్యవసాయ డ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, సభ్యులు

హైదరాబాద్ సెప్టెంబర్ 30 జన తెలంగాణ

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్ మండలం అంతాయిపల్లి ×ణూజలో 30.09.2026న నిర్వహించిన కిసాన్ మేళాకు తెలంగాణ వ్యవసాయ డ రైతు సంక్షేమ కమిషన్ గౌరవ చైర్మన్ శ్రీ ఎం. కోదండ రెడ్డి గారు, గౌరవ సభ్యులు శ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు, మరికంటి భవాని రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ రైతులతో మాట్లాడి వారి సమస్యలు, వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మరికంటి భవాని రెడ్డి గారు మహిళా రైతులు, మహిళా రైతు సంఘాలు, మహిళల ఆర్థిక సాధికారతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా మాట్లాడారు. వ్యవసాయ రంగంలో మహిళల పాత్రను మరింత ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. శ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ప్రకృతి వ్యవసాయం, తక్కువ పెట్టుబడితో రైతులకు ప్రయోజనం కలిగించే సాగు పద్ధతులపై మాట్లాడారు. నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చే విధానాలపై దృష్టి పెట్టాలని సూచించారు.కిసాన్ మేళాలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, ×ూూ, డి. విజయేందర్ రెడ్డి, ×ూూ, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ూణ-ూూహీూ మధు మోహన్, ఖఎఖ హయత్‌నగర్

రూ.1.82 కోట్ల గంజాయి పట్టివేత..

365 కేజీల గంజాయి స్వాధీనం.
లారీ కారు బైక్ స్వాధీనం.
ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.



హైదరాబాద్ సెప్టెంబర్ 30 జన తెలంగాణ

ఒరిస్సా నుంచి మహారాష్ట్రకు మూడు వాహనాల్లో తరలి వెళుతున్న గంజాయిని ఖమ్మం జిల్లా భద్రాచలం డిటిఎఫ్ ఇతర ఎక్సైజ్ టీములు కలిసి పట్టుకున్నారు. ఈ మూడు వాహనాల్లో 365 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 1.82 కోట్లుగా ఉంటుందని ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి తెలిపారు.

కేసు వివరాల్లోకి వెళితే..

భద్రాచలం వీరభద్ర ఫంక్షన్ హాల్ సమీపంలో డిటిఎఫ్ కొత్తగూడెం టీం తనిఖీలు నిర్వహించారు. ఈ తన్కీలో తొలతగా బైక్ పై వస్తున్న వ్యక్తి వద్ద తొమ్మిది కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా కు చెందిన దివాకర్ మండల్(22) అనే వ్యక్తి వద్ద 9 కిలాల గంజాయితో పాటు బైకును సీజ్ చేశారు. బైక్ వెనక వస్తున్నటువంటి హుందాయి కార్ పై అనుమానం వచ్చి ఎక్సైజ్ టీములు తనిఖీలు నిర్వహించగా కారులో 100 కేజీల గంజాయి లభ్యమైంది. ఈ కేసులో ఎలక్ట్రిషన్ గా పనిచేసే అటువంటి ఒరిస్సాకు చెందిన సుమన్ పాల్ (22) అదుపులోకి తీసుకున్నారు. కారు బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను విచారించగా మరో లారీలో కూడా గంజాయి ఉన్నట్లు నిందితులు ఇచ్చిన సమాచారం.. కరుణ కరుణగిరి వద్ద ఆగి ఉన్నటువంటి లారీని తనిఖీలు చేయగా 263.2 కేజీల గంజాయి పట్టుబడింది. లారీ లో ఉన్న రాజశేఖర్ మార్గి (22), లారీ లో ఉన్న క్లీనర్ బ్రిజన్ నాసా(20) ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు వీరిద్దరు కూడా ఒరిస్సాకు చెందిన వ్యక్తులుగానే గుర్తించారు లారీ కూడా ఒరిస్సా ప్రాంతానికి చెందినదిగా ఉంది. కొత్తగూడెం డిటిహెచ్ సిఐ రమాదేవి మరో సిఐ కిష్టయ్య, నరేందర్ రెడ్డి తో పాటు ఎస్ఐ సలీముల్లా ఖాన్ శ్రీధర్ రావులతో కలిపి సిబ్బందికరీం, మౌలాంకర్, వీరబాబు, శ్రీనివాస్, నర్సింహరావు, రమేష్, పార్థసారధి, విల్సన్, సీతారాం, వీరభద్రం, రాకేష్, కిరణ్, ప్రసన్న కుమార్ ఈ ఆపరేషన్ లో పాల్గొన్నారు. గంజాయిని పట్టుకున్నటువంటి ఖమ్మం టీంలను ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి, ఎన్ఫోర్స్మెంట్ జాయింట్ కమిషనర్ అంజన్ రావు,ఖమ్మం డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి అభినందించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 01,2026

వేసవి నీటి సరఫరాపై ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి: ఎండీ అశోక్ రెడ్డి

సింగూరు--మంజీరా ఆధారిత ప్రాంతాలకు ప్రత్యామ్నాయ జలవనరులతో ప్రాంతాలవారీ కాంటింజెన్సీ ప్రణాళిక
పనిచేస్తున్న పవర్ బోర్‌వెల్స్‌కు 15 రోజుల్లో లైన్‌మెన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం
పనిచేయని బోర్‌వెల్స్‌లో అత్యవసర అవసరాలకు ఉపయోగపడే వాటికి ప్రాధాన్య మరమ్మతులు
నీటి వృథా నియంత్రణతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
ఎస్టీపీల వద్ద ట్రీటెడ్ వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను విస్తరించాలి
ప్రైవేట్ ఎస్టీపీల సర్వే చేపట్టి 15 రోజుల్లో ట్రీటెడ్ వాటర్ లభ్యత మ్యాపింగ్ పూర్తి చేయాలి



హైదరాబాద్ సెప్టెంబర్ జన తెలంగాణ

రానున్న వేసవిలో నగర తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే సమగ్ర ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుత జలవనరులు, ప్రాంతాలవారీ నీటి డిమాండ్, పంపిణీ వ్యవస్థ, ప్రత్యామ్నాయ వనరులను సమగ్రంగా విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేయగల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సింగూరు--మంజీరా జలవనరులపై ఆధారపడిన ప్రాంతాల్లో సరఫరాపై ప్రభావం పడకుండా ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని అందించేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.వేసవి నీటి సరఫరా సన్నద్ధత, సింగూరు--మంజీరా కాంటింజెన్సీ ప్లాన్, పవర్ బోర్‌వెల్స్ పునరుద్ధరణ, ఫిల్లింగ్ స్టేషన్ల అవసరాలు, నెట్‌వర్క్ కనెక్టివిటీ, పారిశ్రామిక-బల్క్ నీటి సరఫరా, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం తదితర అంశాలపై బుధవారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో జేఎండీ మయాంక్ మిట్టల్ తో కలిసి అయన ఉన్నతస్థాయి ఎండీ సమీక్ష నిర్వహించారు.

సింగూరు- మంజీరా ప్రాంతాలకు ప్రత్యేక కార్యాచరణ :

సింగూరు- మంజీరా జలవనరులపై ఆధారపడిన ప్రాంతాలను గుర్తించి, అత్యవసర పరిస్థితుల్లో ఆయా ప్రాంతాలకు ఏ ప్రత్యామ్నాయ వనరు నుంచి, ఏ మార్గంలో, ఎంత పరిమాణంలో నీటిని అందించవచ్చనే వివరాలతో ప్రాంతాలవారీ కాంటింజెన్సీ ప్లాన్ సిద్ధం చేయాలని ఎండీ ఆదేశించారు.ప్రత్యామ్నాయ సరఫరాకు అవసరమైన ఇంటర్‌కనెక్షన్లు, జంక్షన్లు, వాల్వ్ ఆపరేషన్లు, పైప్‌లైన్ అనుసంధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. వేసవిలో అధిక డిమాండ్ ఉండే ప్రాంతాలు, చివరి ప్రాంతాలు, తక్కువ ఒత్తిడితో నీరు అందుతున్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట కొత్త పైప్‌లైన్లు, నెట్‌వర్క్ బలోపేత పనులకు సాంకేతిక ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు.నీటి వృథా నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి:రానున్న వేసవిలో పెరిగే నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, నీటి వృథాను నియంత్రించడాన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని ఎండీ అధికారులను ఆదేశించారు. జలమండలి సరఫరా చేస్తున్న తాగునీటిని అనవసరంగా వృథా చేయడం, గృహేతర అవసరాలకు దుర్వినియోగం చేయడం వంటి వాటిని క్షేత్రస్థాయిలో గుర్తించి నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా నీటిని వృథా చేస్తున్నట్లు గుర్తించిన సందర్భాల్లో ముందుగా అవగాహన కల్పించడంతో పాటు, పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై అమల్లో ఉన్న నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదే సమయంలో, కేవలం నియంత్రణ చర్యలకే పరిమితం కాకుండా నీటి సంరక్షణపై ప్రజల్లో బాధ్యతాయుతమైన వినియోగ సంస్కృతిని పెంపొందించేలా విస్తృత అవగాహన కార్యక్రమాన్ని రూపొందించాలని ఎండీ ఆదేశించారు. వేసవిలో నీటి డిమాండ్, అందుబాటులో ఉన్న జలవనరులు, నీటి వృథా వల్ల సరఫరా వ్యవస్థపై పడే ప్రభావం, ప్రతి కుటుంబం పాటించాల్సిన నీటి పొదుపు పద్ధతులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. ఇందుకోసం మీడియా, సామాజిక మాధ్యమాలు, క్షేత్రస్థాయి ప్రచార కార్యక్రమాలు తదితర వేదికలను సమర్థంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.నీటి సంరక్షణ కార్యక్రమానికి మరింత విస్తృత ప్రజా భాగస్వామ్యం కల్పించే దిశగా ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రజలకు నీటి పొదుపు, బాధ్యతాయుత వినియోగంపై సందేశం అందించేలా ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన కార్యాచరణ, ప్రచార ప్రణాళిక, ప్రజలకు చేరవేయాల్సిన ముఖ్య సందేశాలతో సమగ్ర ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు.నీటి వృథాను అరికట్టడం, అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సమర్థంగా వినియోగించడం, ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణను విస్తృత ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎండీ స్పష్టం చేశారు.ఫిల్లింగ్ స్టేషన్లను అవసరాలకు అనుగుణంగా విస్తరించాలి:ప్రస్తుతం ఉన్న ఫిల్లింగ్ స్టేషన్ల సామర్థ్యం, ట్యాంకర్ల రాకపోకలు, రోజువారీ డిమాండ్, వేసవిలో పెరిగే అవసరాలను సమీక్షించి, అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు అవసరమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఎండీ ఆదేశించారు. ట్యాంకర్లు అనవసరంగా ఎక్కువ దూరం ప్రయాణించకుండా, నీటి అవసరం ఉన్న ప్రాంతాలకు సమీపంలో ఫిల్లింగ్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఫిల్లింగ్ పాయింట్లను హేతుబద్ధీకరించాలని సూచించారు.కొత్త ఫిల్లింగ్ స్టేషన్లకు స్థలం, నీటి వనరు, మౌలిక సదుపాయాలు, అవసరమైన వ్యయం, అమలు గడువులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

పవర్ బోర్‌వెల్స్‌కు స్పష్టమైన నిర్వహణ బాధ్యత:

ప్రస్తుతం పనిచేస్తున్న పవర్ బోర్‌వెల్స్‌లో ఒక్కోదానికి 15 రోజుల్లోగా ఒక లైన్‌మెన్‌ను ఇన్‌ఛార్జ్‌గా నియమించాలని ఎండీ ఆదేశించారు. బోర్‌వెల్ ప్రదేశం, డివిజన్, ఇన్‌ఛార్జ్ వివరాలు, నీటి లభ్యత, ఆపరేటింగ్ సమయం, సరఫరా చేసే ప్రాంతం తదితర సమాచారంతో కేంద్రీకృత ఆన్‌లైన్ డేటాబేస్ రూపొందించాలని సూచించారు.ప్రతి బోర్‌వెల్‌కు అవసరాన్ని బట్టి ఆపరేషనల్ క్యాలెండర్ రూపొందించాలని, సాధారణ నీటి సరఫరా అందుబాటులో ఉన్నప్పుడు అనవసరంగా వినియోగించకుండా కాంటింజెన్సీ అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. వీటి నిర్వహణ, పనితీరును సంబంధిత డీజీఎంలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పనిచేయని పవర్ బోర్‌వెల్స్‌లో వేసవి అవసరాలకు వాస్తవంగా ఉపయోగపడే వాటిని ప్రాంతాలవారీగా గుర్తించి, ప్రాధాన్య క్రమంలో పునరుద్ధరించాలని సూచించారు. ప్రత్యామ్నాయ జలవనరులు లేని, సరఫరా అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్న, అధిక కనెక్షన్లు కలిగిన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చి, మరమ్మతులు, నెట్‌వర్క్ కనెక్టివిటీ, అంచనా వ్యయం, పూర్తి గడువులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ట్రీటెడ్ వాటర్‌ను గృహేతర అవసరాలకు మళ్లించాలి:తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన మురుగునీటిని ల్యాండ్‌స్కేపింగ్, పార్కులు, నిర్మాణ రంగం, సెంట్రల్ మీడియన్లు తదితర గృహేతర అవసరాలకు గరిష్ఠ స్థాయిలో వినియోగించాలని ఎండీ ఆదేశించారు.జలమండలి నిర్వహిస్తున్న ఎస్టీపీల వద్ద సాంకేతికంగా సాధ్యమైనచోట ట్రీటెడ్ వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను ఏర్పాటు చేసి, అవసరాలకు అనుగుణంగా విస్తరించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో ట్రీటెడ్ వాటర్ ఎక్కడ అందుబాటులో ఉంది, సమీపంలో ఎక్కడ గృహేతర డిమాండ్ ఉంది, ఎంత పరిమాణం అవసరం, ట్యాంకర్ లేదా పైప్‌లైన్ ద్వారా ఎలా సరఫరా చేయవచ్చనే అంశాలతో సోర్స్--డిమాండ్ మ్యాపింగ్ చేపట్టాలని ఆదేశించారు.ప్రైవేట్ ఎస్టీపీలను కూడా ట్రీటెడ్ వాటర్ వనరులుగా మ్యాపింగ్ చేయాలి:జలమండలి ఎస్టీపీలతో పాటు నగరంలోని ప్రైవేట్ ఎస్టీపీలను కూడా ట్రీటెడ్ వాటర్ వనరులుగా పరిగణించాలని ఎండీ ఆదేశించారు. ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు, భారీ నివాస--వాణిజ్య ప్రాజెక్టుల్లోని ఎస్టీపీలపై సమగ్ర సర్వే చేపట్టి, వాటి ప్రదేశం, సామర్థ్యం, రోజువారీ ట్రీటెడ్ వాటర్ లభ్యత, నాణ్యత, ప్రస్తుత వినియోగం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.నిర్ణీత గడువులో నమోదు చేసుకోని ప్రైవేట్ ఎస్టీపీల వివరాలను క్షేత్రస్థాయి అధికారులు సేకరించాలని, 15 రోజుల్లో ప్రాంతాలవారీగా సమగ్ర డేటాబేస్ సిద్ధం చేయాలని ఆదేశించారు.మొదటి దశలో ట్రీటెడ్ వాటర్ లభ్యతను మ్యాపింగ్ చేసి, రెండో దశలో సమీపంలోని గృహేతర వినియోగదారులు, డిమాండ్ కేంద్రాలను గుర్తించాలని సూచించారు. దూరం, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, వ్యయాన్ని బట్టి ట్యాంకర్ల ద్వారా సరఫరా, పైప్‌లైన్ అనుసంధానం లేదా ఫిల్లింగ్ పాయింట్ల ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రైవేట్ ఎస్టీపీల ట్రీటెడ్ వాటర్‌ను సమీపంలోని పార్కులు, ల్యాండ్‌స్కేపింగ్, సెంట్రల్ మీడియన్లు, ఓఆర్ఆర్ పరిసర గృహేతర అవసరాలకు వినియోగించే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. ట్రీటెడ్ వాటర్ మౌలిక సదుపాయాలు మంచినీటి సరఫరా వ్యవస్థతో కలవకుండా ప్రత్యేక గుర్తింపు, స్పష్టమైన విభజన ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

పారిశ్రామిక, బల్క్ సరఫరాపై ప్రభావాన్ని అంచనా వేయాలి:

పారిశ్రామిక, బల్క్ వినియోగదారులకు ప్రస్తుతం అందిస్తున్న నీటి పరిమాణం, సరఫరా విధానం, సంబంధిత జలవనరులను సమీక్షించాలని ఎండీ ఆదేశించారు. సింగూరు--మంజీరా కాంటింజెన్సీ అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే ఆయా సరఫరాలపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు.

ప్రతిపాదనలు క్షేత్రస్థాయిలో అమలు చేయగలిగేలా ఉండాలి:

వేసవి సన్నద్ధతకు సంబంధించిన ప్రణాళికలు కేవలం ప్రతిపాదనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయగల స్పష్టమైన కార్యాచరణతో ఉండాలని ఎండీ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి అంశానికి ప్రస్తుత పరిస్థితి, గుర్తించిన సమస్య, ప్రతిపాదిత పరిష్కారం, చేపట్టాల్సిన పని, అంచనా వ్యయం, అమలు గడువు, బాధ్యత వహించే అధికారుల వివరాలను నిర్దిష్టంగా పొందుపరచాలని ఆదేశించారు.

సంబంధిత సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తమ పరిధిలోని క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, నిర్దిష్ట లక్ష్యాలు, కాలపరిమితులతో కూడిన ప్రాంతాలవారీ వేసవి కాంటింజెన్సీ కార్యాచరణను సిద్ధం చేసి అమలుకు సన్నద్ధంగా ఉండాలని ఎండీ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జలమండలి మల్కాజిగిరి ఈడీ పంకజ, ఆపరేషన్ డైరెక్టర్లు నారాయణ, సత్యనారాయణ, కిరణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ ప్రభు, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలతో పాటు ట్రాన్స్ మిషన్, ఐటీ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

పర్వతం వెంకటరమణ పదవీ విరమణ సన్మానం



వలిగొండ మండల కేంద్రంలోని మినీ ఫంక్షన్ హాల్‌లో సీహెచ్‌వో పర్వతం వెంకటరమణ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మెడికల్ ఆఫీసర్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది హాజరయ్యారు.
వెంకటరమణ 1996లో గరిడేపల్లిలో పీహెచ్‌వోగా ఉద్యోగం ప్రారంభించి 31 ఏళ్ల పాటు సేవలందించి, నల్లగొండ జిల్లా నాంపల్లి పీహెచ్‌సీ పరిధిలో సీహెచ్‌వోగా పదవీ విరమణ చేశారు. కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు ఆయనను శాలువాతో సత్కరించారు.
31 ఏళ్లు ప్రజలకు సేవ చేయడంసంతృప్తినిచ్చిందని, నిబద్ధతతో పనిచేస్తే ప్రజల అభిమానం లభిస్తుందని వెంకటరమణ అన్నారు.

నిరుపేద విద్యార్థికి మహా అది సేవా సమితి చేయూత



నీట్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించిన తొర్రూరు మండలం చెర్లపాలేనికి చెందిన నిరుపేద విద్యార్థి కొమ్ము ప్రకాష్‌కు మహా అది సేవా సమితి రూ.20 వేల ఆర్థిక సాయం అందించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నత విద్యకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ సాయం చేసినట్లు తెలిపారు.సంస్థ ప్రతినిధి డా. అలువాల విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతిభ ఉన్నా ఆర్థిక కారణాలతో చదువు ఆపే మాదిగ విద్యార్థులకు అండగా ఉండడమే తమ లక్ష్యమన్నారు. సమాజం ఇచ్చిన అవకాశాలను తిరిగి నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు కోసం వినియోగిస్తున్నామని చెప్పారు.మరింత మంది విద్యార్థులకు సాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, సర్పంచ్ ధర్మారపు మహేందర్, డా. ధర్మారపు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: చైర్మన్ శ్రావణ్



తొర్రూర్ :పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తూసం శ్రావణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.సఫాయ్ మిత్రలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, విధి నిర్వహణలో రక్షణ సామగ్రి, వారి కుటుంబాలకు సామాజిక భద్రతా పథకాల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తొర్రూరును పరిశుభ్రంగా ఉంచుతున్న సఫాయ్ మిత్రల సంక్షేమమే తమ బాధ్యత అని తెలిపారు.
వారి ఆరోగ్యం, భద్రతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, వైద్య సిబ్బంది, సఫాయ్ మిత్రలు పాల్గొన్నారు.

బోధన్ అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత

బోధన్ నియోజకవర్గంలో బిగ్ నెల్లి మంజీరా నుంచి అక్రమ ఇసుక తరలిస్తున్నట్లు ఓ ట్రాక్టర్ ను బోధన్ తాసిల్దార్ విట్టల్ తెల్లవారుజామున మూడు గంటలకు పట్టుకున్నారు మరో ట్రాక్టర్ పరారైనట్లు తెలిపారు పట్టు పట్టిన ట్రాక్టర్ను కేసు నిమిత్తం రూలర్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు సమాచారం చెప్పారు హంగర్ గా అక్రమా ఇసుక డంపులను సీజ్ చేసి ప్రభుత్వ పనులకు తరలిస్తున్నట్లు సమాచారం తెలియజేశారు



తెలంగాణ ప్రజలకు "జాగో తెలంగాణ -- భాగో తెలంగాణ -- ఖేలో

తెలంగాణ"-నినాదమిచ్చిన మంత్రి వాకిటి శ్రీహరిలి
ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ రోజుకు 30 నిమిషాలు కేటాయించాలి-రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి పిలుపు
ఆరోగ్యకరమైన తెలంగాణే లక్ష్యం-మంత్రి వాకిటి శ్రీహరి
9 మందికి ఛాలెంజ్ విసిరిన మంత్రి

హైదరాబాద్, సెప్టెంబర్ 30:జన తెలంగాణ

తెలంగాణ ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర క్రీడా శాఖ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్) సంయుక్త ఆధ్వర్యంలో "జాగో తెలంగాణ -- భాగో తెలంగాణ -- ఖేలో తెలంగాణ" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలందరూ కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కనీసం 30 నిమిషాల సమయాన్ని నడక, పరుగు, వ్యాయామం లేదా యోగా వంటి శారీరక కార్యకలాపాలకు కేటాయించాలని సూచించారు.
విద్యార్థులు, మహిళలు, యువత, ఉద్యోగులు, వ్యాపారులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు తమ దినచర్యలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని మంత్రి కోరారు. ప్రజల ఆరోగ్యం మెరుగుపడితేనే ఆరోగ్యకరమైన, చురుకైన, శక్తివంతమైన తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.
"జాగో తెలంగాణ -- భాగో తెలంగాణ -- ఖేలో తెలంగాణ" కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా 9 మంది ప్రముఖులకు ఛాలెంజ్ విసిరారు.
ఛాలెంజ్ స్వీకరించిన ప్రతి ఒక్కరూ మరో తొమ్మిది మందికి ఛాలెంజ్ విసురుతూ ఈ ఆరోగ్య చైతన్య కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, భారత ప్రముఖ మాజీ క్రికెటర్ మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎజ డ ఎండీ సోని బాలాదేవి, డిజిపీ సీవీ ఆనంద్, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్, పారా అథ్లెట్ దీప్తి జీవాంజి, షూటింగ్ క్రీడాకారిణి ఈషా సింగ్ తదితర ప్రముఖులను మంత్రి ఈ ఛాలెంజ్‌లో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు.
ప్రతి ఒక్కరూ తాము చేస్తున్న వ్యాయామం, నడక, పరుగు, యోగా లేదా ఇతర శారీరక కార్యకలాపాలకు సంబంధించిన 27 సెకండ్ల చిన్న వీడియో (రీల్) రూపొందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని మంత్రి సూచించారు.
అదే సమయంలో మరో 9 మందిని ట్యాగ్ చేసి, వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు.
ప్రజల్లో ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించేలా రూపొందించే మంచి రీల్స్‌ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్) ద్వారా ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు.
స్వామి వివేకానంద సందేశాన్ని గుర్తుచేస్తూ "లేవండి, పరిగెత్తండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.
వ్యాయామాన్ని ఒక కార్యక్రమంగా కాకుండా జీవన విధానంగా మార్చుకోవాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని మంత్రి కోరారు.
"జాగో తెలంగాణ -- భాగో తెలంగాణ -- ఖేలో తెలంగాణ" అనే నినాదాన్ని ప్రతి ఇంటికీ, ప్రతి గ్రామానికీ, ప్రతి పట్టణానికీ తీసుకెళ్లి ఈ వ్యాయామ పండుగను ప్రజా ఉద్యమంగా విజయవంతం చేయాలని ఆయన మనస్ఫూర్తిగా పిలుపునిచ్చారు.

పారదర్శకంగా డబల్ బెడ్ రూమ్ కేటాయింపు

బోధన్ :నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇండ్లను కేటాయింపు పక్రియను అధికారుల పారదర్శకంగా నిర్వహించారు చైర్మన్ మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వో హౌసింగ్ ఈ ఈ తో పాటు కౌన్సిలర్లు పర్యవేషణలు వార్డ్ ప్రకారం లాటరీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు మొత్తం 384 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రస్తుతం 294 ఇండ్లకు మాత్రమే అధ్ర నిర్వహించినట్లు అధికారులు తెలిపారు రిజర్వేషన్ ప్రకారం నిబంధనల ప్రకారం ఎస్సీలకు 17% ఎస్టిలకు ఆరు శాతం మైనార్టీలకు 12 శాతం ఇతరులకు 65% చొప్పున కేటాయింపులు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు

చందానగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

శేర్లింగంపల్లి: గంజాయి అక్రమ రవాణా, విక్రయానికి పాల్పడుతున్న ఇద్దరిని చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో నిఘా పెట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిని విశాఖకు చెందిన మెరిపాటి మనోజ్ కుమార్ (22), విజయనగరానికి చెందిన ఎం. ఆశాజ్యోతి (23)గా గుర్తించారు.
ఒడిశాలోని కుందులి నుంచి గంజాయి తెచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. గంజాయి నమూనాలను ఎఫ్ఎస్ఎల్ పరీక్షకు పంపి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 01,2026

ఒడుదొడుకులు ఎదుర్కొని నష్టాల్లో ముగిసిన సూచిలు



ముంబయి: దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు (ఫ్రీశీఎన ఝుతీఎవ్) బుధవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ దాదాపు 650 పాయింట్లు పతనమైంది. క్రూడాయిల్ ధరలు అధిక స్థాయుల్లో కొనసాగుతుండడం, విదేశీ మదుపర్ల విక్రయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

సెన్సెక్స్ ఉదయం 72,441.15 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 72,529.07) నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ.. ఇంట్రాడేలో 73,062.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 48.78 పాయింట్ల 72,480.29 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 95.75 పాయింట్ల నష్టంతో 22,620.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, సన్‌ఫార్మా, టైటాన్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. కోటక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 97 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4188 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

ముఖ్య మార్కెట్ సూచీలు

సెన్సెక్స్ 72,480.29	▼ 48.78	(0.07%)
నిఫ్టీ 22,620.45	▼ 95.75	(0.42%)
డాలర్ / రూపాయి 95.81	–	

సెన్సెక్స్ 30 – ప్రధానంగా నష్టపోయిన షేర్లు

- ఎటర్నల్స్, సన్‌ఫార్మా, టైటాన్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్
- లాభపడ్డ షేర్లు: కోటక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్

బ్రెంట్ క్రూడ్ $97 (బారెల్స్)

బంగారం $4188 (ఔన్స్)

ఇంటర్నెట్ లేకుండానే.. మొబైల్‌లో లైవ్ టీవీ ఛానల్స్!



ఇప్పటివరకూ ఏదైనా వీడియోను మొబైల్‌లో చూడాలంటే కచ్చితంగా ఇంటర్నెట్ సదుపాయం ఉండాల్సిందే. ఇకపై వైఫై, డేటా అవసరం లేకుండానే ఫోన్‌లో లైవ్ టీవీ ఛానల్స్‌ను చూడబోతున్నాం. ఇందుకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రసార భారతి సిద్ధమవుతోంది. త్వరలోనే డైరెక్ట్ టు మొబైల్ (ణ2వీ) టెక్నాలజీని తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. కమర్షియల్‌గా అమలు చేసేందుకు అక్టోబర్‌లో రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ జారీ చేయనున్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఇందుకు సంబంధించిన ప్రాజెక్ట్‌పై ఐఐటీ కాన్పూర్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి ప్రసార భారతి పనిచేస్తోంది. ఈ టెక్నాలజీకి అవసరమైన ట్రయల్స్ కూడా పూర్తయ్యాయి. 470-582 వీనఓ స్పెక్ట్రమ్ బ్యాండ్‌లో ణ2వీ ప్రసారాలు ఉంటాయని పరిశోధనల్లో తేలింది. దీనివల్ల సెల్యులార్ నెట్‌వర్క్‌లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, ఫోన్లు కూడా వేడెక్కవని స్పష్టమైంది. దేశవ్యాప్తంగా 19కి పైగా నగరాల్లో ప్రస్తుతం ణ2వీ టెక్నాలజీపై ట్రయల్స్ జరుగుతున్నాయి.

'యాపిల్ పే' భారత్‌కు వచ్చేసింది.. పిన్/ఓటీపీ లేకుండానే పేమెంట్స్

డీ2ఎమ్ టెక్నాలజీ అంటే..

ఇంటర్నెట్, వైఫై, సిమ్ కార్డు సాయం లేకుండానే ప్రజలకు లైవ్ టీవీ, ఇంటర్నెట్, కాల్స్ అందించే సరికొత్త టెక్నాలజీ ఈ డీ2ఎమ్. ముఖ్యంగా గిరిజన, అటవీ, కొండ ప్రాంతాలు, మారుమూల పల్లెల్లో నివసించే ప్రజలకు ఈ సాంకేతికత ద్వారా తయారైన ఫోన్, ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

సవాళ్లు ఇవే..

ఈ టెక్నాలజీ అమలులో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. ఫోన్లలో దీన్ని వినియోగించడానికి ూూజ 3.0 ప్రమాణాలు అవసరం. అయితే, ప్రస్తుతం మార్కెట్లో ఉన్న చాలా స్మార్ట్‌ఫోన్లు ఇందుకు సపోర్ట్ చేయవు. మరోవైపు, ఈ టెక్నాలజీ రాకతో డేటా వినియోగం కూడా తగ్గుతుంది. దీనివల్ల తమ ఆదాయానికి గండి పడుతుందని ప్రముఖ టెలికాం సంస్థలు ఆందోళన లేవనెత్తుతున్నట్లు సమాచారం.



భారత మార్కెట్‌లోకి గూగుల్ ఫిట్‌బిట్ ఎయిర్

ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ (+శీశీస్త్రశ్రీవ) దేశీయ మార్కెట్‌లోకి తన తొలి స్క్రీన్‌లెస్ ఫిట్‌నెస్ ట్రాకర్ ఫిట్‌బిట్‌ఎయిర్‌ను (+శీశీస్త్రశ్రీవ ఖీఱ్ఎఱ్ ూఅతీ) విడుదల చేసింది. దీని ధరను రూ.13,999గా నిర్ణయించింది. అక్టోబర్ 2 నుంచి విక్రయానికి రానుంది. ఎంపిక చేసిన గ్లోబల్ మార్కెట్స్‌లో ఈ ఏడాది మే నెలలో దీన్ని గూగుల్ విడుదల చేసింది. భారత్‌లో నిర్వహించిన 'మేడ్ బై గూగుల్' ఈవెంట్‌లో దీన్ని తొలిసారి ప్రదర్శించింది. తాజాగా అందుబాటులోకి తెచ్చింది.

ఫిట్‌బిట్ ఎయిర్‌లో స్క్రీన్ ఉండదు. కాబట్టి నోటిఫికేషన్లు కనిపించవు. మీ చేతికి ఓ బ్యాండ్‌లా దీన్ని ధరించుకోవాల్సి ఉంటుంది. మీ ఫోన్ యాప్‌లో మొత్తం డేటా దర్శనమిస్తుంది. ఫిట్‌బిట్ ఎయిర్ సాయంతో 24/7 హార్ట్‌రేట్, ఎస్‌పీఓ2, ఆటో యాక్టివిటీ డిటెక్షన్, స్లీప్ స్టేజెస్, స్లీప్ డ్యూరేషన్ వంటివి తెలుసుకోవచ్చు. ఒకసారి బ్యాటరీ ఛార్జింగ్ చేస్తే ఏడు రోజుల పాటు పనిచేస్తుంది. కేవలం ఐదు నిమిషాల ఛార్జింగ్‌తో రోజంతా వినియోగించుకోవచ్చని కంపెనీ చెబుతోంది.

ఇంటర్నెట్ లేకుండానే.. మొబైల్‌లో లైవ్ టీవీ ఛానల్స్!

గూగుల్ హెల్త్‌కోచ్‌ను వినియోగించుకోవడానికి వీలుగా 3 నెలల గూగుల్ హెల్త్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌తో వస్తోంది. మొత్తం నాలుగు రంగుల్లో లభిస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ కార్డులతో కొనుగోళ్లపై రూ.1000 క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయం కూడా ఉంది. గూగుల్ స్టోర్, ఫ్లిప్‌కార్ట్, క్రోమా, రిలయన్స్ డిజిటల్, విజయ్ సేల్స్‌లో ఫిట్‌బిట్ ఎయిర్‌ను కొనుగోలు చేయొచ్చు.

మొబైల్ ఫోన్ల ధరలు 16% పెరిగాయ్.. 10వేల్లోపు వాటిపైనే అధిక భారం



దిల్లీ: మొమొరీ ధరల కారణంగా దేశీయంగా మొబైల్ ఫోన్ ధరలు సగటున 16 శాతం మేర పెరిగాయని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. మొబైల్ ఫోన్ తయారీలో కీలకమైన వీటి దిగుమతులపై రూపాయి పతనం కూడా మరింత ప్రభావం చూపిందని పేర్కొంది. చైనాకు చెందిన వన్‌ప్లస్ మాత్రమే పెద్దగా ధరలు పెంచలేదని తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఓ నివేదిక వెలువరించింది.

"2026 తొలి అర్ధ భాగంలో దేశంలో స్మార్ట్‌ఫోన్ ధరలు సగటున 16 శాతం పెరిగాయి. వన్‌ప్లస్ మాత్రం 8 శాతం మాత్రమే పెంచింది. మొమొరీ ధరల కారణంగా స్మార్ట్‌ఫోన్ విక్రయాల సగటు రెండో త్రైమాసికంలో ధర రూ.30వేలకు (318 డాలర్లు) చేరింది" అని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ తెలిపింది.

10వేల ఫోన్లపైనే..

మెమొరీ చిప్‌ల ధరల పెరుగుదల కారణంగా రూ.10వేల్లోపు బడ్జెట్ ఫోన్లపై అధిక ప్రభావం పడిందని నివేదిక తెలిపింది. సగటున 32 శాతం వీటి ధరలు పెరిగాయని పేర్కొంది. మొబైల్ తయారీలో దీని వాటానే అధికం కావడం ఇందుకు కారణమని తెలిపింది. దీంతో 2026 తొలి అర్ధభాగంలో రూ.10వేల్లోపు సెగ్మెంట్‌లోని స్మార్ట్‌ఫోన్ విక్రయాలు గతేడాదితో పోలిస్తే 65 శాతం మేర క్షీణించినట్లు నివేదిక వెల్లడించింది. అత్యధికంగా అమ్ముడయ్యే రూ.10-15వేల సెగ్మెంట్‌లోని స్మార్ట్‌ఫోన్ విక్రయాలు కేవలం 20 శాతానికి పరిమితమైనట్లు పేర్కొంది.

వన్‌ప్లస్ ముందుగానే విడిభాగాలు కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవడం వల్ల మెమొరీ ధరల ప్రభావం పడలేదని నివేదిక తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లు 99 శాతం స్థానికంగా తయారైనవేనని కౌంటర్ పాయింట్ పేర్కొంది. 2028 కంటే ముందు మెమొరీ ధరలు దిగొచ్చే అవకాశం లేదని కౌంటర్ పాయింట్ అంచనా వేసింది.



ట్రాయ్ ఆదేశాలు.. ఇక మరిన్ని వాయిస్‌ం SMS రీఛార్జి ప్లాన్స్

ఇంటర్నెట్ డెస్క్: వాయిస్, ఎస్సెమ్మెస్ ప్రయోజనాలతో మరిన్ని స్పెషల్ టారిఫ్ వోచర్లను (ూఎ) అందించాలని టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ (ు=ూ×) టెల్కోలను ఆదేశించింది. వాయిస్‌ం ఎస్సెమ్మెస్ ప్రయోజనాలు కలిగిన రీఛార్జి ఆప్షన్లు పరిమితంగా ఉన్నాయని, అధిక వ్యాలిడిటీ కలిగిన ప్లాన్లే ఎక్కువగా ఉన్నాయని గుర్తించింది. ఈ నేపథ్యంలో తక్కువ కాలవ్యవధితో అందుబాటు ధరలో ఈ స్పెషల్ టారిఫ్ వోచర్లను అందించాలని టెలికాం కంపెనీలను ఆదేశించింది.

వాయిస్, ఎస్సెమ్మెస్ ప్లాన్లపై గతేడాది ఏప్రిల్ 7న సంప్రదింపుల పత్రాన్ని ట్రాయ్ విడుదల చేసింది. దీనిపై భాగస్వామ్యపక్షాల నుంచి అభిప్రాయాలను సేకరించింది. 1132 మంది తమ అభిప్రాయాలను తెలియజేశారు. జూన్ 15న ఓపెన్ హౌస్ డిస్కషన్ కూడా నిర్వహించింది. ఈ క్రమంలోనే టెలికాం కన్జూమర్ ప్రొటెక్షన్ (13వ సవరణ) రెగ్యులేషన్, 2026 నిబంధనలను తాజాగా జారీ చేసింది.

నాసిరకం స్క్రీన్ ప్రొటెక్టర్లపై నిషేధం.. దీ×ూ ప్రమాణాలు ఉండాల్సిందే

దీని ప్రకారం.. వాయిస్, ఎస్సెమ్మెస్, డేటా ప్లాన్ల మాదిరిగానే వాయిస్, ఎస్సెమ్మెస్ ప్రయోజనాలతో కూడిన ప్లాన్లనూ అన్ని కాలవ్యవధులకు అందుబాటులో ఉంచాలని సూచించింది. 30 రోజులతో పాటు.. 30 రోజుల కంటే తక్కువ వ్యాలిడిటీ కలిగిన ప్లాన్లు కూడా ఉండాలని సూచించింది. ఆపరేటర్లు ప్రతి నెలా ఒకే తేదీన రెన్యువల్ చేసుకోగలిగే వ్యాలిడిటీతో వాయిస్, ఎస్సెమ్మెస్‌లు ఉండే ఎస్‌టీవీలను అందించాల్సి ఉంటుంది. దీనివల్ల తక్కువ ఆదాయ వర్గాల వారు తమ అవసరాలకు అనుగుణంగా రీఛార్జు చేసుకునే వెసులుబాటు లభిస్తుందని ట్రాయ్ తెలిపింది. ట్రాయ్ ఆదేశాల నేపథ్యంలో భారతీ ఎయిర్‌టెల్ షేర్లు స్వల్పంగా క్షీణించగా.. వొడాఫోన్ ఐడియా షేర్లు 2 శాతం మేర రాణించాయి.

నాసిరకం స్క్రీన్ ప్రొటెక్టర్లపై నిషేధం.. BIS ప్రమాణాలు ఉండాల్సిందే

ఇంటర్నెట్ డెస్క్: మనం నిత్యంవాడే మొబైల్ ఫోన్ స్క్రీన్ ప్రొటెక్టర్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిర్ణీత ప్రమాణాలు అందుకోని నాసిరకం ప్రొటెక్టర్ల అమ్మకాలపై నిషేధం విధించింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు అందుకున్న ప్రొటెక్టర్లనే ఇకపై విక్రయించాలని స్పష్టంచేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది.

ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోన్ ఇప్పుడు అనివార్యమైపోయింది. మొబైల్ ఫోన్ స్క్రీన్‌పై గీతలు పడకుండా, పొరపాటున చేజారినా పాడవకుండా ఉండేందుకు దాదాపు అందరూ ఈ స్క్రీన్ ప్రొటెక్టర్లను వినియోగిస్తుంటారు. రోడ్డు మీద రూ.50 మొదలుకొని రూ.500 వరకు వివిధ ధరల్లో లభ్యమవుతుంటాయి. ధరను బట్టి వీటి నాణ్యతలోనూ తేడాను గమనించొచ్చు. ఈ నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ ప్రొటెక్టర్లను బీఐఎస్ పరిధిలోకి తీసుకొచ్చారు. ఈ నిబంధనలు పాటించేందుకు 2027 ఏప్రిల్ 1 వరకు తయారీదారులు, దిగుమతిదారులకు కేంద్రం గడువు ఇచ్చింది. కొన్ని నాణ్యతా ప్రమాణాలను, నిబంధనలను నిర్దేశించింది.గ్లాస్ పరిమాణం, దృఢత్వం ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కేంద్రం పేర్కొంది. డిస్‌ప్లే స్పష్టంగా కనిపించేలా ఉండాలని, బ్లూలైట్ ఫిల్టర్ ఉండాల్సిందేనని స్పష్టంచేసింది. స్క్రీన్‌గార్డు ప్యాకెట్‌పై తయారీదారుల వివరాలు, బ్యాచ్ నంబర్, గ్లాస్ మందం వంటి వివరాలు తప్పనిసరిగా ముద్రించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల తక్కువ ధరకు లభించే నాసిరకమైన ప్రొడక్టుల స్థానంలో నాణ్యమైన స్క్రీన్ ప్రొటెక్టర్లు మార్కెట్‌లోకి అందుబాటులోకి వస్తాయి. అదే సమయంలో వీటికి కాస్త అధిక ధర చెల్లించాల్సి రావొచ్చు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 01,2026

ఒక కుటుంబానికి ఆరోగ్య బీమా ఎంతుంటే సరిపోతుంది..

ఆరోగ్య బీమా అవసరం గురించి చాలా మందికి తెలిసిందే. అలాగని, మీకు మీ కుటుంబానికి ఏదో ఒక మొత్తానికి బీమా ఉంటే సరిపోదు. మీ కుటుంబ వైద్య అవసరాలను బట్టి మీరు బీమా మొత్తాన్ని నిర్ణయించుకోవాలి. నిరంతరం పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా, ఈ రోజు సరిపోతుందని అనిపించే బీమా మొత్తం భవిష్యత్తులో మీ చిన్న వైద్య చికిత్స అవసరాలకు కూడా సరిపోకపోవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో, ఆరోగ్య బీమాను కొనుగోలు చేసేటప్పుడు సరైన బీమా హామీ మొత్తాన్ని ఎంచుకోవాలి. పూర్తి ఆరోగ్య రక్షణ కోసం..ఆదాయం, వయసు, కుటుంబ పరిమాణం ఆధారంగా సరైన ఆరోగ్య బీమా కవరేజ్ ఎంత ఉంటే సరిపోతుందో ఇక్కడ తెలుసుకుందాం.

ప్రాథమిక పరిమితి

ప్రస్తుతం దేశంలోని ఒక సగటు కుటుంబానికి రూ.10 లక్షల బీమా కవరేజీ సరిపోతుందని బీమాకు సంబంధించిన మార్కెటింగ్ ప్రతినిధులు ప్రాథమిక అంచనాగా చెబుతున్నారు. అయితే, పెరుగుతున్న వైద్య ద్రవ్యోల్బణం తీరును బట్టి చూస్తే, ముఖ్యంగా గుండె శస్త్రచికిత్సలు, క్యాన్సర్లు, జీవితాన్ని మార్చేసే తీవ్రమైన ఇతర అనారోగ్య సంఘటనలు వంటి విషయంలో ఈ మొత్తం ప్రధాన నగరాల్లో సరిపోకపోవచ్చు. ఎందుకంటే, భారత్‌లో వైద్య ద్రవ్యోల్బణం సంవత్సరానికి 12 నుంచి 13 శాతంగా ఉంది. ఏళ్ల తరబడి చికిత్స ఖర్చులు నిరంతరం పెరుగుతున్నందున, మెట్రో నగరంలో కొద్దికాలం xజఖలో ఉండడానికి లేదా ఒక సాధారణ శస్త్రచికిత్సకు కూడా రూ.6 నుంచి 8 లక్షల వరకు ఖర్చు కావచ్చు.

అధునాతన చికిత్సల వల్ల ఆసుపత్రి బిల్లులు పెరుగుతున్నందున, చాలా బీమా సంస్థలు ఇప్పుడు రూ.10 లక్షల ఆరోగ్య బీమాను ఒక ప్రాథమిక పరిమితిగా పరిగణిస్తున్నారు. కాబట్టి, కొనుగోలుదారులు ముందుగానే తమ పాలసీలో సూపర్ టాప్-అప్‌లను చేర్చుకోవాలి. వయసు, నగరం, జీవనశైలి మొదలగువాటిని పరిగణనలోకి తీసుకోవాలని బీమా మార్కెటింగ్ నిపుణులు చెబుతున్నారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య బీమాకు సంబంధించిన ప్రాథమిక భావన, ఆధునిక కాలంలో దాని ప్రాముఖ్యత, ఒక నిర్దిష్ట ఆరోగ్య బీమా పాలసీని ఎంచుకునే ముందు పరిగణించవలసిన అనేక కీలక అంశాలను తప్పక తెలుసుకోవాలి.

వయసు

ఆరోగ్య బీమా కవరేజీ ఎంత ఉండాలో నిర్ణయించుకునేటప్పుడు పాలసీదారుల వయసు చాలా కీలకం. చాలా మంది యువకులు పెద్దగా అనారోగ్య సమస్యలు లేకుండా ఉంటారు. మీరు యువకులై ఉండి, గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించే సంస్థల్లో



పనిచేస్తుంటే, తక్కువ బీమా మొత్తాన్ని ఎంచుకోవచ్చు. అయితే, మీ వయసు 40 ఏళ్లు పైబడి ఉంటే, బీమా మొత్తం మీ వార్షిక ఆదాయానికి కనీసం 3 రెట్లు ఉండడం మేలు. అంటే, మీరు సంవత్సరానికి రూ.6 లక్షలు సంపాదిస్తుంటే, రూ.18 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు కవరేజీ ఉండడం సరైంది.

బీమా మొత్తం ఎక్కువ..ఎందుకు?

వృద్ధుల(75, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వ్యక్తులు)కు..ముఖ్యంగా మెట్రో నగరాల్లో రూ.10 లక్షల ఆరోగ్య బీమా కవరేజ్ సరిపోకపోవచ్చు. అటువంటి వ్యక్తులు ఆరోగ్య నిపుణులతో చర్చించి రూ.15 నుంచి 25 లక్షల కవరేజ్ పరిధిని లేదా బేస్ ం సూపర్ టాప్-అప్‌ను పరిగణించడం మేలు. భారత్ అంతటా ఆరోగ్య సంరక్షణ ఖర్చులు ఒకేలా లేవు. చిన్న పట్టణాల కంటే మెట్రో నగరాల్లో వైద్య ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. మీ బీమా కవరేజ్ పెద్ద పట్టణంలో కూడా చికిత్స ఖర్చులను భరించడానికి సరిపోవాలి. రోబోటిక్ సర్జరీలు, ఆసుపత్రుల గది ఛార్జీలు, అధునాతన స్కానర్లు వంటి వాటికి గ్రామీణ ప్రాంతాల కంటే మెట్రో నగరాల్లో చాలా ఎక్కువ ఖర్చు అవుతుంది. కాబట్టి, ఆరోగ్య బీమా కవరేజీని నిర్ణయించేటప్పుడు ఒక వ్యక్తికి సంబంధించిన ఆరోగ్య బీమా కవరేజ్, కుటుంబ కవరేజ్‌తో పాటు నగర వైద్య ఖర్చులను కూడా తప్పక గమనించాలి.

పరిగణించాల్సినవి

సంపాదించే వ్యక్తిపై భార్య, పిల్లలు ఆధారపడి ఉంటే, ప్రాథమికంగా రూ.10-20 లక్షల ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ ఉంటే సరిపోవచ్చు. అయితే, అదే కుటుంబంలో సీనియర్ సిటిజన్లు ఉంటే వారికి రూ.20-25 లక్షల(క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజ్‌తో సహా) హామీ మొత్తం ఉండాలి. పాలసీలో క్యాన్సర్, కిడ్నీ ఫెయిల్యూర్, గుండె జబ్బుల వంటి వ్యాధులకు కవరేజీ ఉండేలా చూసుకోవాలి. విస్తృతమైన క్యాష్‌లెస్ ఆసుపత్రుల నెట్‌వర్క్ ఉన్న ప్లాన్‌ను ఎంచుకోవాలి. ప్లాన్‌లో క్లెయింలపై పరిమితులు లేదా కో-పేమెంట్ నిబంధనలు ఉన్నాయో లేదో తనిఖీ చేయండి. తక్కువ వెయిటింగ్ పీరియడ్ ఉన్న ప్లాన్ కోసం చూడండి.

వృద్ధాప్యంలో ఉన్నవారు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువ. వారికి ముందు నుంచే ఏదైనా వ్యాధి ఉండే అవకాశం లేదా గతంలో హార్ట్ బైపాస్ వంటి పెద్ద శస్త్రచికిత్స చేయించుకున్న పరిస్థితి ఉండొచ్చు. సీనియర్ సిటిజన్ల కోసం ఆరోగ్య బీమాలో కవరేజీ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు వారి వైద్య చరిత్ర, ప్రస్తుత జీవనశైలి, వ్యక్తిగత ఆదాయాన్ని పరిగణించండి. యువతతో పోలిస్తే సీనియర్ సిటిజన్లకు ప్రీమియం ఎక్కువే ఉంటుంది. దీన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

చివరిగా

ప్రతి ఒక్కరి వైద్య చికిత్స అవసరాలు ఒకేలా ఉండవు. ఈ విషయాన్ని ఆరోగ్య బీమా సంస్థలు చాలా ఏళ్లుగా గమనిస్తూ వస్తున్నాయి. వ్యక్తుల ప్రత్యేక వైద్య అవసరాలను తీర్చడానికి, వారు 'రైడర్స్'(తీఅఽవతీం) రూపంలో అదనపు సదుపాయాలను రూపొందించారు. అవసరాన్ని బట్టి, తమ బీమా ప్లాన్‌ను మరింత సమర్థవంతంగా, సమగ్రంగా మార్చుకోవడానికి ఎవరైనా ఈ రైడర్లను ఎంచుకోవచ్చు. ప్రసూతి రైడర్(ఎథవతీఅఱ్ఎ తీఅఽవతీ), తీవ్ర అనారోగ్య రైడర్(ఎతీఱ్ఱఅఱ్ఱశ్రీ అశ్రీశ్రీఅవం తీఅఽవతీ), హాస్పిటల్ క్యాష్, సూపర్ టాప్-అప్ వంటివి కొన్ని ప్రసిద్ధ రైడర్లు లేదా అదనపు సదుపాయాలు. వీటిని కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు.

పదవీ విరమణ ప్రణాళికను దెబ్బతీసే ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడమెలా..



చాలా మంది పొదుపుపై దృష్టి పెట్టి పదవీ విరమణ కోసం ప్రణాళిక వేసుకుంటారు. కానీ, వారు కాలక్రమేణా డబ్బు విలువ తగ్గిపోతుందని మర్చిపోతారు. ద్రవ్యోల్బణ ప్రభావం వల్ల ఖర్చులు/జీవన వ్యయం పెరిగిపోతుంది. మీ పదవీ విరమణ ప్రణాళిక, పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా లేకపోతే మీ పొదుపు ఆశించినంత కాలం నిలవకపోవచ్చు. ద్రవ్యోల్బణం మార్కెట్ పతనంలా ఒక్కసారే భయాందోళనలను సృష్టించదు. ఇది నెమ్మదిగా, నిశ్శబ్దంగా పనిచేస్తూ, కాలక్రమేణా మీ సంపద విలువను క్షీణింపజేస్తుంది. ద్రవ్యోల్బణ ప్రభావం ఎలా పనిజేస్తుంది, దాన్ని ఎదుర్కోవడానికి మన పెట్టుబడులు ఎలా ఉంటే బాగుంటుందో ఇక్కడ తెలుసుకుందాం.

ద్రవ్యోల్బణ ప్రభావం

మీరు 30 సంవత్సరాల్లో పదవీ విరమణ చేయాలని ప్రణాళిక వేసుకుని, సురక్షితంగా జీవించడానికి రూ. 3 కోట్లు అవసరమని అంచనా వేసారనుకుందాం. ఈ రోజు అది ఒక పెద్ద, సురక్షితమైన మొత్తంగా అనిపిస్తుంది. కానీ, ఇక్కడే అసలు విషయం ఉంది. సగటు వార్షిక ద్రవ్యోల్బణ రేటు 6 శాతం అనుకున్నట్లయితే, రూ. 3 కోట్ల మొత్తం 30 ఏళ్ల తర్వాత సుమారు రూ. 52 లక్షలకు పడిపోతుంది. ఇప్పుడు మీ నెలవారీ ఖర్చులకు రూ. 50,000 ఖర్చు చేస్తే, 30 సంవత్సరాల తర్వాత అదే జీవనశైలిని కొనసాగించడానికి మీకు నెలకు దాదాపు రూ. 2.87 లక్షలు అవసరం అవుతాయి. ఇక్కడ ద్రవ్యోల్బణమనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు. అది మీ పదవీ విరమణ కలలను హరించే ఒక అత్యంత ప్రభావిత శక్తి.

ఆరోగ్య సంరక్షణ

పదవీ విరమణ చెందినవారికి ఆందోళన కలిగించే అంశం, ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరగడం. ఇవి సగటు ద్రవ్యోల్బణం కంటే వేగంగా పెరుగుతున్నాయి. భారత్‌లో వైద్యానికి సంబంధించిన వార్షిక ద్రవ్యోల్బణం 10% కంటే ఎక్కువ ఉంది. కాబట్టి, ఇలాంటి ఖర్చులకు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ప్రణాళిక వేసుకోకపోతే, పదవీ విరమణలో ఆరోగ్య సంరక్షణ అనేది అతి పెద్ద ఖర్చుగా మారవచ్చు. సమగ్ర ఆరోగ్య బీమాలో పెట్టుబడి పెట్టండి. భవిష్యత్తు వైద్య అవసరాల కోసం వైద్య రిజర్వ్ నిధిని పక్కన పెట్టండి.

పెట్టుబడి ఎందులో?

పదవీ విరమణ చేసిన చాలా మంది రిస్క్‌ను నివారించడానికి పూర్తిగా 'డెట్' పెట్టుబడి సాధనాలు మేలని అనుకుంటారు. కానీ, అధిక ద్రవ్యోల్బణం ఉన్న పరిస్థితుల్లో ఈ వ్యూహం విఫలం కావచ్చు. ఈ పెట్టుబడులు నామమాత్రంగా కొంత రక్షణను అందించినప్పటికీ, అవి పరిమిత రాబడిని అందిస్తాయి. దీనివల్ల మీ సంపద ద్రవ్యోల్బణం కంటే తక్కువగా పెరుగుతుంది. మరి, మెరుగైన విధానం ఏదనే విషయాన్ని కూడా తెలుసుకోవాలి. 5-8 ఏళ్ల కాలవ్యవధి పెట్టుబడులకయితే..రక్షణ, మితమైన వృద్ధి కలయిక కోసం బ్యాలెన్స్‌డ్ లేదా హైబ్రిడ్ ఫండ్లను పరిగణించడం మేలు. 8 ఏళ్లు, అంతకంటే ఎక్కువ కాలవ్యవధి ఉన్న పెట్టుబడులకయితే ఈక్విటీకి గణనీయంగా కేటాయించి దీర్ఘకాలంలో ద్రవ్యోల్బణాన్ని అధిగమించే రాబడులను లక్ష్యంగా పెట్టుకోవచ్చు.

గరిష్ఠ రాబడులను పొందడానికి, నష్టాలను తగ్గించుకోవడానికి, డెట్, ఈక్విటీ ఆస్తుల స్థిరమైన మిశ్రమంతో కూడిన వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియోను కలిగి ఉండండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, 30% ఈక్విటీలో, 30% ఫిక్స్‌డ్ ఇన్‌కంలో, 30% స్థిరాస్తిలో, 10% బంగారంలో పెట్టుబడి పెట్టడం మేలు. వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెట్టడం వల్ల ద్రవ్యోల్బణం సమయంలో కూడా మీరు వివిధ పెట్టుబడులకు సంబంధించి నష్టాలను తగ్గించుకోవడానికి వీలుంటుంది. తద్వారా నష్టాన్ని తగ్గించుకుంటూనే మెరుగైన రాబడులను పొందవచ్చు.

ఫ్లోటింగ్-రేట్ బాండ్లు

అధిక ద్రవ్యోల్బణం ఉన్న కాలంలో ఫ్లోటింగ్-రేట్ బాండ్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ఒక తెలివైన చర్య కావచ్చు. ఇవి స్వల్పకాలిక లాభాలను అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. సాధారణంగా, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు రెండూ ఒకేసారి పెరుగుతాయి. ద్రవ్యోల్బణం అంచనా వేసిన స్థాయిలను మించినప్పుడు, డిమాండ్‌ను నియంత్రించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీx) స్వల్పకాలిక రెపో రేట్లను పెంచుతుంది. ఫ్లోటింగ్-రేట్ బాండ్ ఫండ్లు, ప్రామాణిక వడ్డీ రేటుకు అనుగుణంగా సర్దుబాటు అయ్యే కూపన్ రేట్లు గల బాండ్లలో పెట్టుబడి పెడతాయి.

ఫైనాన్షియల్ ప్లానర్

ఒక పటిష్ఠమైన పదవీ విరమణ ప్రణాళికను సరళంగా, చైతన్యవంతంగా ఉంచడంతో పాటు క్రమం తప్పకుండా సమీక్షించడం చాలా అవసరం. పదవీ విరమణ ప్రణాళిక అంటే ఒకే లక్ష్య నిధిని నిర్దేశించుకోవడం మాత్రమే కాదు. అది నిరంతర అనుకూలతకు సంబంధించినది. దీనికై మీరు అనుభవజ్ఞుడైన ఫైనాన్షియల్ ప్లానర్(ఆర్థిక సలహాదారు)ను సంప్రదించడం చాలా మంచిది. వీరు కేవలం పెట్టుబడులు పెట్టించడమే కాదు, ఊహించని ఖర్చులు/భవిష్యత్తు కోసం ఖాతాదారులను దిశా నిర్దేశం చేసి వారి ఆర్థిక ప్రగతికి సహాయపడతారు.

వివిధ మిడ్ క్యాప్ ఫండ్లపై రాబడులివే..

ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే విషయానికొస్తే, మీ పెట్టుబడి లక్ష్యాలను చేరుకోవడానికి సరైన మార్కెట్ క్యాపిటలైజేషన్ గల పథకాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఆధారంగా వర్గీకరించిన వివిధ రకాల ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పథకాలున్నాయి. ఈ పథకాలలో మిడ్‌క్యాప్ ఫండ్లు ప్రముఖమైనవి. మిడ్‌క్యాప్ ఫండ్లు మధ్యస్థ స్థాయి కంపెనీల్లో పెట్టుబడి పెడతాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(ఖజుదీx) నిర్ణయించిన మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం కంపెనీల జాబితాలో 101-250 మధ్య ర్యాంక్ ఉన్న వాటిని మిడ్‌క్యాప్ కంపెనీలు అంటారు. ఈ ఫండ్లు సాధారణంగా లార్జ్ క్యాప్ ఫండ్ల కంటే మెరుగైన రాబడిని అందించగలవు. భారత్‌లో మిడ్‌క్యాప్ కంపెనీలు వృద్ధి దశలో ఉన్నాయి కాబట్టి, వీటికి లార్జ్ క్యాప్ కంపెనీలుగా మారే అవకాశం కూడా ఉంది. అందువల్ల, మిడ్‌క్యాప్ స్టాక్స్ ద్వారా ప్రయోజనం పొందడానికి 8-10 సంవత్సరాల పెట్టుబడి వ్యవధి కలిగి ఉండడం ముఖ్యం.

మిడ్‌క్యాప్ ఫండ్‌ను ఎంచుకునే ముందు ఫండ్‌కు సంబంధించిన మునుపటి పనితీరును విశ్లేషించడం చాలా కీలకం. అనేక మార్కెట్ సైకిళ్లలో ఫండ్ పనితీరును అంచనా వేయాలి. 2026, సెప్టెంబరు 25 వరకు అత్యుత్తమ పనితీరు కనబరిచిన మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్ల జాబితాను ఇక్కడ చూడొచ్చు.

గమనిక: మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి



ఉంటాయి. ఇవే ఫలితాలు భవిష్యత్తులోనూ వస్తాయని హామీ లేదు. కొన్ని పరిస్థితుల్లో నష్టాలు కూడా రావచ్చు. కాబట్టి, ఏదైనా మ్యూచువల్ ఫండ్ పథకంలో పెట్టుబడి పెట్టే ముందు సెబీ రిజిస్టర్డ్ ఫైనాన్షియల్ అడ్వైజర్‌ను సంప్రదించడం మేలు.

టర్మ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వెనక్కి.. లాభమేనా?



కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడంలో టర్మ్ ఇన్సూరెన్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంది. సాధారణ టర్మ్ పాలసీలో పాలసీ కాలపరిమితి ముగిసే వరకూ జీవించి ఉంటే, ఎలాంటి సొమ్మూ వెనక్కి రాదు. దీంతో చాలామంది ఇప్పటికీ, ఈ పాలసీని తీసుకునేందుకు ఇబ్బంది పడుతుంటారు. దీన్ని గమనించిన బీమా సంస్థలు రిటర్న్ ఆఫ్ ప్రీమియం పేరుతో ప్రత్యేక ప్లాన్లను అందించడం ప్రారంభించాయి. పాలసీ కాలపరిమితి పూర్తయ్యే వరకూ పాలసీదారు జీవించి ఉంటే, చెల్లించిన మొత్తం ప్రీమియాన్ని తిరిగి ఇస్తామని చెబుతున్నాయి. పాలసీ కాలపరిమితిలో మరణం సంభవిస్తే, నామినీకి బీమా మొత్తం లభిస్తుంది. చెల్లించిన సొమ్ము తిరిగి వస్తుందనే ఆలోచనతో చాలామంది ఈ ప్లాన్ల వైపు మొగ్గు చూపుతారు. కానీ, వీటిలో ఉండే వాస్తవ ఖర్చు, ఇతర అంశాలను పరిశీలించడం అవసరం.

ప్రీమియం భారం..

ఈ పాలసీల్లో ప్రధానంగా గమనించాల్సింది ప్రీమియం ధర. ఒకే బీమా మొత్తం, కాల పరిమితి కలిగిన సాధారణ టర్మ్ పాలసీతో పోలిస్తే, వీటి ప్రీమియం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుంది. పెరిగిన ప్రీమియం భారం వల్ల చాలామంది తమ కుటుంబ అవసరాలకు సరిపడా రక్షణ కాకుండా తక్కువ బీమా మొత్తాన్ని ఎంచుకుంటారు. ఇది అనూహ్య పరిస్థితులు ఎదురైనప్పుడు కుటుంబానికి లభించాల్సిన రక్షణను తగ్గిస్తుంది. అంతేకాకుండా ఈ పాలసీల్లో లభించే సగటు రాబడి కేవలం 4.5 శాతం నుంచి 5.5శాతం మధ్య మాత్రమే ఉంటుంది. 20 నుంచి 30 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ద్రవ్యోల్బణం ప్రభావం వల్ల తిరిగి వచ్చే సొమ్ము కొనుగోలు శక్తి ఇప్పటి విలువతో పోలిస్తే గణనీయంగా తగ్గిపోతుంది.

రద్దు చేసుకుంటే...

వ్యక్తిగత కారణాల వల్ల పాలసీని మధ్యలోనే రద్దు చేసుకుంటే నష్టం వాటిల్లే అవకాశం ఉంది. 2024 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వచ్చిన నిబంధనల ప్రకారం ఏడాది కాలపరిమితి పూర్తయి, పూర్తి ప్రీమియం చెల్లిస్తే, ప్రత్యేక స్వాధీన విలువ లభిస్తుంది. గ్యారెంటీ సరెండర్, స్పెషల్ సరెండర్.. ఈ రెండింటిలో విలువ ఎక్కువగా ఉన్న మొత్తాన్ని కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా మూడేళ్ల తర్వాత పాలసీ రద్దు చేసుకుంటే, చెల్లించిన ప్రీమియంలో కేవలం 30 నుంచి 35 శాతమే వెనక్కి వస్తుంది. అయిదేళ్లకు 50 నుంచి 65 శాతం, పదేళ్లు దాటితేనే 80-90 శాతం వరకూ లభిస్తుంది. ముందస్తు స్వాధీనం వల్ల అసలు ప్రీమియంపై ఎలాంటి రాబడి రాకపోగా, చెల్లించిన సొమ్ములో కొంత కోల్పోవాల్సి వస్తుంది.

ఇలా చేస్తే..

తక్కువ వయసున్నవారు, సుదీర్ఘ కాలపరిమితితో బీమా తీసుకునే వారు ప్రీమియం వెనక్కి వచ్చే పాలసీలకు బదులుగా, సాధారణ టర్మ్ పాలసీని తీసుకోవడమే మేలు. ఆ రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసం మొత్తాన్ని దీర్ఘకాలిక పెట్టుబడులకు కేటాయించవచ్చు. 30-40 ఏళ్ల కాలంలో ఆ మిగులు సొమ్ము మ్యూచువల్ ఫండ్ల చక్రవడ్డీ ప్రభావంతో మంచి నిధిగా మారుతుంది. పాలసీ తీసుకునే ముందు వివిధ కంపెనీల క్లెయిం పరిష్కార చరిత్ర, మినహాయింపులు, వేచి ఉండే వ్యవధిని గమనించి నిర్ణయం తీసుకోవడం మంచిది.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 01,2026

'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ ' చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నా: ప?రీ రిలీజ్ ఈవెంట్‌లో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్

'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ 'ను అందరూ థియేటర్స్‌లో ఎంజాయ్ చేస్తారు.. సినిమా పెద్ద హిట్ అవుతుంది: దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి

జన తెలంగాణ సినిమా

ఎస్.ఎస్. రాజమౌళి సమర్పణలో ఫహాద్ ఫాజిల్ హీరోగా నటించిన ఫాంటసీ ఎంటర్‌టైనర్ 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ '. ఆర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్ల మీద శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్ఎస్ కార్తికేయ నిర్మించిన ఈ చిత్రానికి శశాంక్ ఏలేటి దర్శకుడు. అక్టోబర్ 2న మూవీ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో..

హీరో ఫాహద్ ఫాజిల్ మాట్లాడుతూ "ఇంత అభిమానం ఎప్పుడూ చూడలేదు. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. 90 శాతం లైవ్ లొకేషన్స్ లో షూట్ చేశాం. చాలా మంచి ఫీల్ కలిగింది. ఈ సినిమా షూటింగ్ లో దర్శక నిర్మాతలు, సినిమా యూనిట్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. నిజంగా బాగా ఎంజాయ్ చేస్తూ పని చేశాం. ఈ సినిమా మొదలైనప్పుడే మీ సపోర్ట్ మాకు దొరికింది. మీరు ఈ ఈవెంట్ కి రావడం చాలా ఆనందంగా ఉంది. అక్టోబర్ 2 న మా సినిమా చూడండి" అన్నారు. చైల్డ్ ఆర్టిస్ట్ సారా మాట్లాడుతూ.. "ఈ సినిమా ఛాన్స్ ఇచ్చిన దర్శక నిర్మాతలకు చాలా థాంక్స్. ఫాఫా తో పని చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. అక్టోబర్ 2న అందరూ ఈ సినిమా చూడండి..జై ఎన్టీఆర్" అన్నారు.నిర్మాత ఎస్ ఎస్ కార్తికేయ మాట్లాడుతూ.. "నిర్మాతగా ఇది నా మొదటి సినిమా. ఇది ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసే సినిమా. ఇది డెబ్యూ డైరెక్టర్ తీసిన సినిమాలా ఉండదు. ఈ సినిమాలో ప్రతి సీన్ కొత్తగా ఉండేలా దర్శకుడు శశాంక్ మంచి ఔట్ పుట్ ఇచ్చారు. నిర్మాత అంటే ఇలాగే ఉండాలి అని శోబు గారిని చూసి నేర్చుకున్నా. షోయింగ్ బిజినెస్ అని నా బ్యానర్ పేరు పెట్టిందే కీరవాణి బాబాయ్. ఆయనకు స్పెషల్ థాంక్స్. ఫాహద్ ఫాజిల్ సినిమాలంటే నాకు పిచ్చి. ఆ పిచ్చిలోనే శాశాంక్ కథ విని ఫాహద్ ఫాజిల్ కి ఈ కథ చెప్పాలని అన్నా. ఆయన ఈ సినిమా చేయడం చాలా హ్యాపీ. బాబా (రాజమౌళి) మీ పేరును ఇంకా పైకి తీసుకెళ్లాలని నా కోరిక. ఈ సినిమాను హైదరాబాద్ లోని 75 రియల్ లొకేషన్స్ లో షూట్ చేసాం. సినిమా యూనిట్ మొత్తం ఎంతో కష్టపడింది. తారక్ అన్నాను నోరువిప్పి అడగకుండానే మా సినిమా ఈవెంట్ కి వచ్చి సపోర్ట్ చేసినందుకు చాలా చాలా థాంక్స్" అని అన్నారు. దర్శకుడు శశాంక్ మాట్లాడుతూ.. "శోబు సార్, చిన్నా సార్, రాజమౌళి సార్ నాకు ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చినందుకు థ్యాంక్స్, చిత్ర యూనిట్ మొత్తానికి పేరుపేరునా కృతజ్ఞతలు. కార్తికేయ మై పిల్లర్, ఈ సినిమాకు అన్నీ ఆయనే. తారక్ అన్న మా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి రావడం మా యూనిట్ అందరి అదృష్టం" అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ కాలభైరవ మాట్లాడుతూ.. "అక్టోబర్ 2 న ఈ సినిమా చూసి ప్రతి ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుంది. టీం అంతా కలిసి ఎంతో కష్టపడి పని చేశారు. మా లిరికిస్ట్స్, సింగర్స్ అందరికీ స్పెషల్ థ్యాంక్స్" అన్నారు. ప్రత్యేక అతిథి రాఘవేంద్ర రావు మాట్లాడుతూ.. కార్తికేయ చాలా కసితో తీసిన సినిమా 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్.ఎస్. కార్తికేయ వీళ్ళు అనుకున్నారు కదా మీరేనా బాహుబలి సినిమా చేసేది. మాకు రాజమౌళి అవసరం లేదు..శశాంక్ యేలేటితో తీసేస్తాం అని ఎంతో కసితో ఈ సినిమా చేశారు. ఇక సినిమా ఎందుకు హిట్ కాదు చెప్పండి. అక్టోబర్ 2 రిలీజ్ కదా, ఆ గాంధీ గారి ఆశిస్సులు మీపై ఉండాలి. ఇలాంటి వేడుకకు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.దిగ్గజ సంగీత దర్శకుడు కీరవాణి మాట్లాడుతూ.. "ఈ సినిమా దర్శకుడు శశాంక్, వాళ్ళ గురువు చంద్రశేఖర్ ఏలేటిని మించిన వాడు కావాలని కోరుకుంటూ.. మా అబ్బాయి కాలభైరవ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కు మంచి పేరు రావాలని కోరుకుంటూ, నా అభిమాన నటుడు ఫాహద్ ఫాజిల్ కి మంచి హిట్ పడాలని కోరుకుంటూ, మా మరో అబ్బాయి కార్తికేయ మొదటి సారి సినిమా నిర్మాణంలోకి వచ్చారు. ఇన్ని కోరికలు నిజం కావాలంటే అది స్వార్థం కానీ, ఈ సినిమా ట్రైలర్ కి బాలయ్య గారి సాక్షిగా.. జై బాలయ్య, జై ఎన్టీఆర్, డోంట్ ట్రబుల్ ది ట్రబుల్.. ఇక ఈ సినిమా సక్సెస్ పక్కా. అందరూ సినిమా చూడండి" అన్నారు.దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. "ఎమోషనల్ అవుతున్నా. తారక్ తన తమ్ముడి ఫంక్షన్ కోసం వచ్చాడు. ఫాహద్ ఫాజిల్ ఒక్కో సినిమా చూస్తుంటే మైండ్ బ్లోయింగ్. ఆయన ఒక్కో క్యారెక్టర్ చూసి నిజంగా ఆశ్చర్యపోయా. ఫాఫా తెలుగు ప్రజల్లోకి ఎంతగానో వెళ్లిపోయారు. మూడేళ్ళ క్రిందట శశాంక్ కథ చెప్పాడని వచ్చాడు. ఒక దయ్యాన్ని కిడ్నాప్ చేసిన మనిషి కథ అని ఒక్క లైన్ చెప్పాడు. ఆపై 3 గంటల కథ చెప్పాడు. వెంటనే నేను ఓకే చేశా. ఈ సినిమా చూసి నేను ఏడ్చాను. ఖచ్చితంగా ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నా. కార్తికేయ వెరీ గుడ్ బిజినెస్ మ్యాన్. అతను హై పొజీషన్ కి వెళ్తాడు అని నమ్ముతున్నా. ఇది నిజంగా గొప్ప సినిమా. అక్టోబర్ 2 న అందరూ బాగా ఎంజాయ్ చేస్తారు" అని అన్నారు.మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ.. "గాయం నుంచి కోలుకున్నా. డ్రాగన్ చెప్పిన సమయానికే విడుదల అవుతుంది. కోవిడ్ అనే టఫ్ సమయంలో ఒక టాలెంట్ నెమ్మదిగా మనలోకి వచ్చింది. అదే ఫాహద్ సార్. మొదటిసారి బెంగళూరులో ఆయన సినిమా చూశా. నాకు అతి తక్కువ మంది యాక్టర్స్ ఇష్టం. అందులో మొదటి వ్యక్తి ఫాహద్ ఫాజిల్. దేశం గర్వించదగ్గ నటుడు ఫాహద్. ఆయన తెలుగులో మొదటిసారి లీడ్ యాక్టర్ గా చేస్తున్న ఫాహద్ గారికి మంచి విజయం దక్కుతుందని నమ్ముతున్నా. దర్శకుడిగా శశాంక్ మొదటి సినిమా ఈ డోంట్ ట్రబుల్ ద ట్రబుల్. ఈ సినిమా ఆయనకు గొప్ప విజయం అందించాలని కోరుకుంటున్నా. కార్తికేయ ఈ రోజు నిర్మాతగా ఇక్కడ నిలబడటం చాలా సంతోషంగా ఉంది. మా జక్కన్న చేసే ప్రతి ప్రయత్నంలో కార్తికేయ ఉన్నాడు. ట్రిపులార్, బాహుబలి సినిమాల వెనుక మా తమ్ముడు కార్తికేయనే ఉన్నాడు. కార్తికేయ కెరీర్ లో ఈ సినిమా గొప్ప చిత్రంగా నిలవాలని కోరుకుంటున్నా" అన్నారు.

అక్టోబర్ 9th వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతున్న చకోర -- Lunar Love Bird

జన తెలంగాణ సినిమా

ఎఱస్త్రష్ట్ర జీశీఎ జశీఎఎవతీఎఱుశ్రీం బ్యానర్ పై డా. చింతాడ హేమారావు నిర్మాతగా, ఎఱ్రా -- ఎఱఱ్ఝస్త్రవ ×ఎశీఅఱఎ ఱాఱష్‌బతీవం నిర్మాణ సారథ్యంలో మంగా శ్రీనివాస్ రచన-దర్శకత్వంలో రూపొందిన మాస్ పోయెట్రీ మ్యూజికల్ లవ్ స్టోరీ చకోర -- ఱాబఱుతీ దీఱతీఎ .

ఈ చిత్రాన్ని వీక్షించిన సెన్సార్ సభ్యులు చిత్ర నిర్మాత మరియు దర్శకుల్ని అభినందించారు. సెన్సార్ కత్తెరకు పని చెప్పకుండా యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ను అతి తక్కువ నిడివి 2.17.58 సెకండ్స్ తో ఆద్యంతం ప్రేక్షకులని సీట్ లో నుంచి కదలకుండా కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో చిత్రాన్ని రక్తి కట్టించారని చిత్ర యూనిట్ ని ప్రశంసించారు.

శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా చకోర -- ఱాబఱుతీ ఱాశీఙవ దీఱతీఎ' చిత్రం ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 9న థియేటర్లలో విడుదల కానుంది. చకోర ఆడియో హక్కులు ఱూవతీఱవం వీబంఱఎ దక్కించుకుంది.

నటీనటులు - శ్రవణ్, మలైకా టి వాసుపల్, అనుష్క లూహార్, యామిని, ఎల్ బి శ్రీరామ్, సుమన్, బ్రహ్మాజీ, ఇంద్రజ, మణి చందన, నెల్లూరు సుదర్శన్, ప్రభావతి, మాధవి ప్రసాద్, జనార్దన్, ఆకెళ్ళ గోపాల కృష్ణ, వంగపండు,వంశీ, సుమంత్, భాను, సూర్య మాకిరెడ్డి, తదితరులు

టెక్నీషియన్స్

లొకేషన్స్ ఢ ప్రమోషనల్ ఆఫీసర్ : సనపల చిన్నబాబు
క్యాషియర్ : హరీష్
లైన్ ప్రొడ్యూసర్: కపర్ది
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : లాలం కన్నాజీ
ఎస్ఎఫ్ఎక్స్ : రఘునాథ్ కేమిశెట్టి
వీఎఫ్ఎక్స్ : చందు ఆది
డీటీఎస్ సౌండ్ ఇంజనీర్ : రాధాకృష్ణ
పాటలు : రామ జోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్
యాక్షన్ కొరియోగ్రఫీ - రామ్ కిషన్
పీఆర్ఓ - సురేష్ (ఎస్ కే మీడియా)



ప్రొడక్షన్ డిజైనర్ - రామ్ చరణ్ తేజ్ లాభాని
డీవోపీ - రుప్ప గోపీకృష్ణ
ఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్
మ్యూజిక్ డైరెక్టర్ - ప్రిన్స్ హెన్రీ
నిర్మాత - డా. చింతాడ హేమారావు
రచన, దర్శకత్వం - మంగా శ్రీనివాస్

"రణబాలి" - నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్ డాక్యుమెంటరీ సిరీస్ సెకండ్ ఎపిసోడ్ 'ది హిస్టరీ వి ఫర్ గాట్' విడుదల

జన తెలంగాణ సినిమా

విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా "రణబాలి" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



"రణబాలి" నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్ పేరుతో రూపొందించిన 4 ఎపిసోడ్స్ డాక్యుమెంటరీ సిరీస్ లో సెకండ్ ఎపిసోడ్ 'ది హిస్టరీ వి ఫర్ గాట్' ఈ రోజు యూట్యూబ్ లో స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ఈ ఎపిసోడ్ లో చరిత్రలో బ్రిటీషర్స్ మనకు తెలియకుండా ఇంటెన్షనల్ గా కనుమరుగు చేసిన నిజాలు ఏంటి, అన్నపూర్ణగా వెలిగిన మన దేశపు ధాన్య సిరులను రైల్వేల నిర్మాణంతో బ్రిటీషర్స్ ఎలా దోచుకుపోయారో హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రశ్మిక తెలిపారు.

హీరోయిన్ రశ్మిక మందన్న మాట్లాడుతూ - చరిత్రలో మనకు కొన్ని సత్యాలు తెలియలేదు అంటే అందుకు కారణం బ్రిటీషర్స్ ఆ నిజాలు మనకు తెలియకుండా చేయడమే. మనం కూడా వాటి గురించి పెద్దగా చర్చించుకోలేదు. ఈ సినిమా కోసం నేను రీసెర్చ్ చేస్తున్నప్పుడు ఆ కాలం గురించి, అప్పటి పరిస్థితులు, ప్రజల గురించి లోతుగా తెలిసింది. అసలు అప్పుడేం జరిగింది అని తెలిసిన తర్వాత ఎంతో భావోద్వేగానికి లోనయ్యాను. అన్నారు.

హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - మన స్నేహుతులు కొందరు బ్రిటీషర్స్ మనకు కొన్ని మంచి పనులు చేశారు. ఇండియన్ రైల్వేస్ ను బ్రిటీష్ వాళ్లు మనకు నిర్మించి ఇచ్చారని చెబుతుంటారు. వాళ్లు రైల్వే లైన్స్ నిర్మించారని చెబుతారు గానీ ఎందుకు నిర్మించారో దాని వెనక వాళ్ల స్వార్థం ఏంటో తెలియకుండా బ్రిటీషర్స్ చేశారు. మనకు అప్పట్లో చరిత్ర అంటే వాళ్లు (బ్రిటీషర్స్) చెప్పేదే. మన వాళ్ల శ్రమతో బ్రిటీషర్స్ వాళ్ల స్వార్థం కోసం నిర్మించుకున్నదే ఇండియన్ రైల్వేస్ అని తర్వాత నేను తెలుసుకున్నాను. భౌగోళికంగా చూస్తే మన దేశం చాలా విశాలమైంది. మనకు కావాల్సినంత సేద్యపు భూమి అందుబాటులో ఉంది. వాళ్లు మన పంటలను వీలైనంత త్వరగా పోర్టులకు తరలించి, అక్కడి నుంచి బ్రిటన్ కు తీసుకెళ్లేందుకు రైల్వే ట్రాక్స్ ఉపయోగపడ్డాయి. ట్రిలియన్స్ డాలర్స్ విలువైన ధాన్యం, పత్తి, మసాలా దినుసులు, బంగారం ఇండియన్ రైల్వేస్ ద్వారా బ్రిటీషర్స్ తరలించారు. మన వనరులన్నీ బ్రిటీషర్స్ దోచుకున్నారు. అన్నారు.

అక్టోబర్ 2న మూడో ఎపిసోడ్ 'ది మెన్ వి ఫర్ గాట్' స్ట్రీమింగ్ కు రాబోతోంది. నాలుగో ఎపిసోడ్ 'ది లాస్ట్ లోడ్' స్ట్రీమింగ్ డేట్ ను త్వరలో ప్రకటించనున్నారు.

ఫిలిం ఫెడరేషన్‌పై భగ్గుమన్న పలు సినీ సంఘాలు

చిత్రపురి హౌసింగ్ సొసైటీలో భారీ అక్రమాల ఆరోపణలు

సినీ యూనియన్లను విచ్ఛిన్నం చేస్తున్నారంటూ విమర్శలు

వల్లభనేని అనిల్‌ను వదిలిపెట్టబోమంటూ తీవ్ర హెచ్చరిక

విచారణ నివేదికలను బయటపెట్టాలని డిమాండ్

ఫిలిం ఛాంబర్‌కు బాధితులు, కార్మిక సంఘాల ప్రతినిధుల వినతిపత్రం

వల్లభనేని అనిల్‌ను జైలులో పెట్టాలి: పాశం యాదగిరి డిమాండ్

హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమకు వెన్నెముకగా భావించే 24 క్రాఫ్ట్స్ కార్మిక సంఘాల వ్యవస్థలో అంతర్గత పోరు రచ్చకెక్కింది. ఫిలిం ఫెడరేషన్‌లోని అధికార వ్యవహారశైలి, టాలీవుడ్ ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ (తెలుగు ఫిలిం వర్కర్స్ ఫెడరేషన్) అధ్యక్షుడిగా వల్లభనేని అనిల్ అక్రమాలు, యూనియన్లలో జోక్యం, ఎన్నికల ప్రక్రియ, కార్మికుల హక్కులు, చిత్రపురి హౌసింగ్ సొసైటీ వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. ఒకవైపు ఫెడరేషన్‌పై నియంతృత్వ పోకడల ఆరోపణలు వినిపిస్తుండగా.. మరోవైపు చిత్రపురి హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు, సభ్యత్వాలు, ఇళ్ల కేటాయింపులు, విచారణ నివేదికలపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సినీ కార్మిక సంఘాల ప్రతినిధులు తెలుగు ఫిలిం ఛాంబర్‌ను ఆశ్రయించడం పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది.

చిత్రపురి సాధన సమితి నాయకులు, 24 క్రాఫ్ట్స్--చిత్రపురి కాలనీ బాధితుల ప్రతినిధులు, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఫిల్మ్ వింగ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రతినిధులు, తెలంగాణ సినిమా వేదిక సభ్యులు తదితరులు కలిసి తెలుగు ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అశోక్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫెడరేషన్‌లో జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్న పరిణామాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, చిత్రపురి వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ తీవ్రంగా మండిపడ్డారు. ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడిగా వల్లభనేని అనిల్ అక్రమాలపై కేసులు పెట్టి జైలులో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇలాంటి మోసగాళ్లను వదిలిపెట్టకూడదన్నారు.

'24 క్రాఫ్ట్స్‌ను గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం'

డైరెక్టర్స్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ మద్దినేని రమేష్ చేసిన వ్యాఖ్యలు ఈ వ్యవహారాన్ని మరింత తీవ్రంగా మార్చాయి. 24 కార్మిక సంఘాలతో కూడిన ఫెడరేషన్‌లో ఒక వ్యక్తి ఆధిపత్యం పెరుగుతోందని ఆయన ఆరోపించారు. డ్యాన్సర్స్ యూనియన్, మహిళా వర్కర్స్ యూనియన్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ మేనేజర్స్ యూనియన్ వంటి పలు సంఘాల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ, వాటిలో విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఫెడరేషన్ ఎన్నికలు, యూనియన్ ఎన్నికల సమయంలో డబ్బు, ఓట్ల వ్యవహారం జరుగుతోందని ఆయన ఆరోపించారు. తనకు అనుకూలంగా లేని వర్గాలను బలహీనపరిచి, అనుకూల వ్యక్తులను వివిధ సంఘాల్లోకి తీసుకురావడం ద్వారా మొత్తం ఫెడరేషన్‌ను ఆధీనంలోకి తెచ్చుకునే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.

'ఫెడరేషన్‌కు 26 వేల మంది కార్మికులు.. నిర్ణయాలు కొందరి చేతుల్లోనా?'

24 క్రాఫ్ట్స్‌లో సుమారు 26 వేల మంది కార్మికుల ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని ప్రతినిధులు పేర్కొన్నారు. ఇంత పెద్ద వ్యవస్థలో ప్రజాస్వామ్యబద్ధమైన విధానం, యూనియన్ల స్వతంత్రత, కార్మికుల హక్కులు కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఫెడరేషన్ నాయకత్వం అన్ని యూనియన్లను సమన్వయం చేయాల్సి ఉండగా, విభేదాలు సృష్టించడం, ప్రత్యర్థి వర్గాలతో చేతులు కలపడం, బైలాస్‌కు విరుద్ధంగా వ్యవహరించడం వంటి ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి.

చిత్రపురిపై రూ.110 కోట్ల స్కామ్ ఆరోపణలు!

చిత్రపురి సాధన సమితి ప్రతినిధి కస్తూరి శ్రీనివాస్ చిత్రపురి హౌసింగ్ సొసైటీ వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో జరిగిన విచారణ నివేదికల్లో సుమారు రూ.110 కోట్ల మేర ఆర్థిక అవకతవకలు జరిగినట్లు పేర్కొన్నారని ఆయన తెలిపారు. 2020--2025 కాలానికి సంబంధించి మరో విచారణ నివేదిక కూడా సిద్ధమైందని, అందులోని వివరాలను పూర్తిగా బహిర్గతం చేయలేదని ఆరోపించారు. విచారణ నివేదిక బయటకు వచ్చిన తర్వాత నిర్దిష్ట కాలవ్యవధిలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అది జరగలేదని పేర్కొన్నారు. అయితే ఈ రూ.110 కోట్లకు సంబంధించిన ఆరోపణలు సంబంధిత విచారణ పత్రాలు, అధికారిక నివేదికల ఆధారంగా స్వతంత్రంగా నిర్ధారించాల్సి ఉంది.

సభ్యత్వాలు.. ఓటర్ల జాబితాపైనా తీవ్ర ఆరోపణలు

చిత్రపురి హౌసింగ్ సొసైటీలో సభ్యత్వాలు, ఓటర్ల జాబితా, ఇళ్ల కేటాయింపులు, రిజిస్ట్రేషన్ల విషయంలో కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సుమారు 1,300 మంది నాన్-మెంబర్ల అంశాన్ని గత న్యాయపరమైన వ్యవహారాలతో ముడిపెట్టి కస్తూరి శ్రీనివాస్ ప్రశ్నించారు. అర్హత, సభ్యత్వం, కేటాయింపు ప్రక్రియపై పూర్తిస్థాయిలో పరిశీలన జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, ఇళ్ల కేటాయింపులు జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

డ్యాన్సర్స్ యూనియన్ వివాదం కూడా ముదిరింది

ఇదే సమయంలో డ్యాన్సర్స్ యూనియన్ వ్యవహారం కూడా వివాదానికి కేంద్రంగా మారింది. తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు వి.వి. సుమలతా దేవి ఫిలిం ఫెడరేషన్ వైఖరిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, కార్యదర్శి రాయపల్లి ప్రసాద్‌లు తమ యూనియన్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. యూనియన్‌లో జరుగుతున్నాయని తాము ఆరోపిస్తున్న అవకతవకలను ప్రశ్నించినందుకే తమపై కక్షసాధింపు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత తొలిసారిగా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన తనను ప్రశాంతంగా పనిచేయనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. జానీ మాస్టర్‌పై విధించిన నాన్-కోఆపరేషన్/సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కూడా డిమాండ్ చేశారు.

'ఫెడరేషన్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి'

ఫెడరేషన్‌లో వ్యక్తిగత ఆధిపత్యం కాకుండా 24 క్రాఫ్ట్స్‌లోని అన్ని సంఘాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతినిధులు కోరారు. యూనియన్ల అంతర్గత సమస్యలను సంబంధిత సంఘాల పరిధిలోనే పరిష్కరించాలని, ఫెడరేషన్ స్థాయిలో పారదర్శక విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. ఫిలిం ఛాంబర్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సినిమాటోగ్రఫీ శాఖ, సహకార శాఖతో పాటు సంబంధిత అధికార సంస్థలు ఈ ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరారు.

'విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయి'

చిత్రపురి హౌసింగ్ సొసైటీకి సంబంధించిన భూములు, సభ్యత్వాలు, ఓటర్ల జాబితా, ఇళ్ల కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు, నిధుల వినియోగం వంటి అంశాలపై సమగ్ర ఆడిట్, విచారణ అవసరమని ప్రతినిధులు పేర్కొన్నారు. తాము అధికారులకు, వివిధ ప్రభుత్వ సంస్థలకు ఇప్పటికే పలు ఫిర్యాదులు, వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. సంబంధిత పత్రాలు, విచారణ నివేదికలు, కోర్టు ఆదేశాలను పరిశీలించి వాస్తవాలను బహిర్గతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చిత్రపురి సాధన సమితి ప్రతినిధి డా. కస్తూరి శ్రీనివాస్, డైరెక్టర్స్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ మద్దినేని రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు వి.వి. సుమలతా దేవి, పలు సినీ సంఘాల ప్రతినిధులు హేమ జిల్లోజు, కలగారా సుధీర్, భీమ్ రెడ్డి గుర్రం రాజు, ఉస్మానియా నగేష్, శివ శంకర్ పటేల్, తోట హరిత, తడివేలు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పుడు ఫిలిం ఛాంబర్ నిర్ణయంపైనే దృష్టి

24 క్రాఫ్ట్స్ ఫెడరేషన్ వ్యవహారం, డ్యాన్సర్స్ యూనియన్ వివాదం, చిత్రపురి హౌసింగ్ సొసైటీ ఆరోపణలు ఒకేసారి తెరపైకి రావడంతో తెలుగు సినీ పరిశ్రమలో ఈ అంశం చర్చనీయాంశమవుతోంది. బాధితులు, కార్మిక సంఘాల ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంపై తెలుగు ఫిలిం ఛాంబర్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775